ANDHRA BHOOMI
SECUNDERABAD, ANDHRA PRADESH
Grams: "BHOOMI"
Phone: Editorial—72127
Office—Three Lines—72126
Redg. H. 309

Largest Circulated Telugu Daily Published From The Capital

ఉదయం *

ఆంధ్రభూమి

ఎడిటర్: గోరాశాస్త్రి

సంపుటి 11 : సంచిక 250 * సికిందరాబాద్ 18—6—1971 శుక్రవారం * 6 రూపాయలు : 13 పైసలు

అత్యధునాతనమైన
బనారస్ చీరెలకు
వయి చేయండి
DAYAL'S TILAK ROAD HYDERABAD



112396

దేశవ్యాప్తంగా అత్యవసర పరిస్థితి ప్రకటించే అవకాశం లేకపోలేదు

పి. డి. చట్టం పునరుద్ధరణ బిల్లుపై చర్చలో మంత్రి కె.సి. పంత్ వివరణ

సరిహద్దు కాల్పుల్లో నష్టపడిన వారికి పరిహారం సమస్య

రాజ్యసభలో కె. సి. పంత్ ప్రకటన

న్యూఢిల్లీ, జూన్ 17 (పి.టి.ఐ)

గత మార్చి నుండి ఇప్పటి వరకూ తూర్పు పాకిస్తాన్ సరిహద్దుల్లోని పాక్ సైనికులు భారత భూభాగంపైకి అక్రమంగా ప్రవేశించి కాల్పులు జరపటం వల్ల 70 మంది భారతీయులు మరణించారని 49 మంది గాయాలు తగిలాయని నేడు రాజ్యసభలో హోంశాఖ సహాయ మంత్రి శ్రీ కె. సి. పంత్ చెప్పారు.

శ్రీ కె. వి. యాదవ్ అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ మరణించిన వారిలో ఎన్ని ఎంతగురు ఆవాస్‌లు కూడా ఉన్నారని ఆయన తెలియజేశారు.

పాకిస్తాన్ సైనికుల కాల్పుల వల్ల మరణించిన వారి కుటుంబాలకు నష్ట పరిహారం చెల్లిస్తారా అని శ్రీయుతులు రాజ్ నారాయణ్, ఎ. డి. మణి, చిత్తబాసు తదితరులు అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ కొన్ని పరిస్థితులలో పరిహారం చెల్లించే అవకాశం ఉంటదనీ, ఈ పద్ధతి కూడా అట్టిదేనని ఆయన అన్నారు. ఈ కాల్పుల వల్ల నష్టపడిన వారికి కుటుంబాలకు నష్ట పరిహారం చెల్లించే విషయం పరిశీలిస్తామని శ్రీ కె. సి. పంత్ చెప్పారు.

సింధ్‌లో విద్యార్థి కార్మిక నాయకుల అరెస్టులకై ఉత్తర్వులు

న్యూఢిల్లీ, జూన్ 17 (యు ఎన్ ఐ.)

పాకిస్తాన్ సైనికాధికారులు సింధ్‌లోని హైదరాబాద్‌లో దాదాపుంది విద్యార్థి నాయకులనూ, కార్మిక, రైతు నాయకులనూ అరెస్టు చేయటానికై ఉత్తర్వులు జారీ చేసినట్టు లాహోర్‌నుండి వెలువడే మధ్యేవ అనే పత్రిక తెలియజేసింది.

అరెస్టయినవారిలో సింధ్ జాతీయ విద్యార్థి ఫెడరేషన్ అధ్యక్షుడు శ్రీ మెహర్ హుస్సేన్‌షా కార్మిక నాయకుడు శ్రీ షమీమవస్తి ఉన్నారు.

ఫాసిజానికిది నాంది కాగలదని వి. కె. కృష్ణమీనన్ హెచ్చరిక

న్యూఢిల్లీ, జూన్ 17 (పి.టి.ఐ)

దేశ వ్యాప్తంగా "అత్యవసర పరిస్థితి" ఏర్పడినట్టుగా ప్రకటించే అవకాశం ఉన్నట్టు దేశీయాంగ శాఖ సహాయ మంత్రి శ్రీ కె. సి. పంత్ నేడు లోక్ సభలో వ్యక్తం చేసారు.

ప్రమేయం డిటెన్షన్ అధికారాలను ప్రభుత్వం చేపట్టాలని యోచనకు గల కారణాలను వివరిస్తూ ఆయన పై అభిప్రాయం ప్రకటించారు దేశీయ, భద్రతా బిల్లు ప్రథమ పఠనంపై చర్చకు సమాధానమిస్తూ ఆయన పై విధంగా అన్నారు. దేశ భద్రతకు అంతర్గత, బహిర్గతమైన ముప్పులను ఎదుర్కోవడానికి అవసరమైన అధికారాలను ఈ బిల్లు సంక్రమింప చేస్తుంది

బ్లాక్‌మార్కెట్ వ్యాపారులు, అక్రమ సంపాదనలపై నైతం వినియోగించడానికి ఈ అధికారాలను ఉద్దేశించినట్లుగా వాదించా "మనం కష్టసమయంలోఉన్నాం దేశవ్యాప్తంగా అత్యవసర పరిస్థితి ఏర్పడినదు ఏవిధంగా ప్రకటించే అవకాశాలు లేవని చెప్పజాలం ఈ సంఘటనలు విపత్తుకు సరళరేఖలను అవిచ్ఛిన్నంగా కొనసాగించడానికి నిరాకరణవర్గాలు అవసరం కాగలవని ఊహించవచ్చు" అని ఆయన అన్నారు

అతికారంగంగేసే తీవ్రతలతో మైనలిటీగా ఉన్న కాలంలో కాబోయేదంపట్టిపోయిన ఈ ప్రెసిడెంటిరిజెన్సీ చట్టాన్ని పునరుద్ధరించడమే ఈ బిల్లు ఆశయం.

ప్రతిపక్షాలన్నీ ఈబిల్లును తీవ్రంగా వ్యతిరేకిస్తూ గట్టిగా ప్రతిఘటిస్తున్నాయి చర్చను పొడిగించడంలో ప్రతిపక్షాలు కృతకృత్యమైనాయి.

బిల్లును తీవ్రంగా వ్యతిరేకించిన వారిలో మాజీ రక్షణ మంత్రి శ్రీ వి. కె. కృష్ణ మీనన్ ముఖ్యులు. దేశంలో ఫాసిజం ఆవిర్భావానికిది నాంది కాగలదని, దేశ గౌరవాన్ని దెబ్బతీయగలదని శ్రీ మీనన్ హెచ్చరిక చేశారు.

అయితే పూర్వం పి. డి. చట్టాన్ని అమలులో ఉన్న కాలంలో శ్రీ మీనన్ కేంద్రంలో మంత్రిగా ఉన్నారని ఆ కాలంలో దాని గడువునొకసారి పొడిగించడం జరిగిందని శ్రీ కె. సి. పంత్ వాదించారు.

చట్ట దిక్కారానికి ప్రాసిక్యూట్ చేయడానికి పిలుస్తున్న సందర్భాలలో ఎవరినీ డిటెన్షన్‌లో ఉంచడంప్రభుత్వ అభిమతం కాదని, మంత్రి అంటిన్నారు.

రాజకీయ ప్రత్యర్థులకు వ్యతిరేకంగా ఈ శాసనాన్ని అధికార పక్షం వినియోగిస్తుందన్న భయం అనవసరమని ఆయన అన్నారు. 1968-69సంవత్సర కాలంలో రాజకీయకారణాలవల ఎవరినీ అరెస్టుచేయలేదని మంత్రి అన్నారు. ఆ ప్రకారే ఇక ముందు కొనసాగగలదని ఆయన అన్నారు

ఈ చట్టం రాజ్యాంగ విరుద్ధం కాగలదన్న వాదాన్ని నిరాకరిస్తూ. పూర్వం పి. డి. చట్టం ఈ పరిక్షకు తట్టుకొన్నదని మంత్రి అన్నారు

ఈ చట్టంవల్ల న్యాయస్థానాలు హేబియస్ కార్పస్ రిట్ జారీచేయడానికి అవకాశమేమీ లేదని ఆయన అన్నారు

దేశీయ భద్రతకు ముప్పుల్లో దేశ భద్రత తలిగిన ప్రజలు భయపడవలసిన దేమీ లేదని అధికార కాంగ్రెస్ సభ్యుడు శ్రీ రామగోపాలరెడ్డి చర్చ సందర్భంలో అన్నారు

దేశ భద్రతకు ప్రమాదం తెచ్చేవారు మట్టుకే ఈ బిల్లును చూసి భయపడవలసి ఉంటుందని ఆయన అన్నారు.

మంత్రిని ప్రశ్నలు అడగ నిరాకరించడం ద్వారా అసంతృప్తి ప్రకటన

రాజ్యసభలో స్వతంత్రపార్టీ సభ్యుల వినూత్న పద్ధతి

న్యూఢిల్లీ, జూన్ 17 (యు ఎన్ ఐ)

మంత్రిని ప్రశ్నలందగ నిరాకరించి, తమ అసంతృప్తిని ప్రకటించడానికి స్వతంత్రపార్టీ సభ్యులిద్దరు నేడు ఒక నూతన పద్ధతికి నాంది పలికారు

సభాధ్యక్షుల పక్షపాతంతో వ్యవహరిస్తూ, మొదట అధికార కాంగ్రెసు సభ్యుని పిలిచిన తర్వాతగాని తమను పిలువడం లేదని వారు ఆరోపించారు.

ఢిల్లీలోని పహార్‌గంజ్ రైల్వే స్టేషనులో జూన్ 14న జరిగిన అగ్ని ప్రమాదాన్ని గురించి ప్రతిపాదించిన సావధాన తీర్మానంపై చర్చ సందర్భంగా ఈ విషయం ఉత్పన్నమైనది

సావధాన తీర్మానాన్ని శ్రీ దయాభాయి పటేల్ (స్వ). శ్రీ ఎం. కె. మోహతా(స్వ). శ్రీ అర్జున్‌అరోరా (అధికార కాం) ప్రతిపాదించారు

రైల్వేశాఖ ఉపమంత్రి శ్రీ మహమ్మద్ షఫీ ఖురేషీ ప్రమాద సంఘటనపైన ప్రకటనను చదివిన తర్వాత ఉపాధ్యక్షుడు శ్రీ బి. డి. జత్తిగేరి మొదట శ్రీ అర్జున్ అరోరాను ప్రశ్నలు అడగడానికి పిలిచారు

శ్రీ అరోరాపై ప్రశ్నలపై ప్రశ్నలను వేస్తుంటే శ్రీ మోహతాలేచి శ్రీ అరోరా కన్నా ముందు తనను పిలువవలసిందని గుర్తుచేశారు శ్రీ అరోరా ముగించిన తర్వాత శ్రీ మోహతాను పిలిచారు. ప్రతిపక్ష సభ్యులను లెక్కచెయ్యడం లేదని, అధికార కాంగ్రెస్ వారికి ప్రశ్నలు అడిగే విషయంలో ప్రాధాన్యత ఇస్తున్నారని ఆరోపిస్తూ శ్రీ మోహతా ప్రశ్నలు వేయడానికి నిరాకరించారు. శ్రీ దయాభాయి పటేల్‌కూడా లేచి అధ్యక్ష స్థానంలో ఉన్నవారు అధికార కాంగ్రెస్ పక్ష పాతంతో వ్యవహరిస్తున్నారని ఆరోపించి ప్రశ్నలు అడగడానికి నిరాకరించారు.

అన్ని పార్టీలకు సమాన అవకాశం ఇస్తున్నానని శ్రీ జత్తిగేరి చెప్పి వ్యవహారాసం సభ్యులకు సంతృప్తి కలిగించినదన్న ఆరోపణ పూర్తిగా సత్యం

(మిగతా 5వ పేజీలో)

స్టేట్ బ్యాంక్ నుండి 60 లక్షల అపహరణ సంఘటనపై చర్చ

60 మంది పార్లమెంటు సభ్యుల అత్యర్థన

న్యూఢిల్లీ జూన్ 17(పి టి. ఐ)

ఇటీవల స్టేట్‌బ్యాంక్ నుండి అరవై లక్షల రూపాయలను అక్రమంగా తీసుకొనడానికి సంబంధించిన సంఘటనపై మరి కొంత చర్చ జరుపడానికి అవకాశాన్ని కల్పించాలని దాదాపు ఏబదిమంది పార్లమెంట్ సభ్యులు స్పీకర్‌ను రాజ్యసభ ఉపాధ్యక్షుని అభ్యర్థించారు. ఈ ఏబదిమంది సభ్యులు పత్రికలకు చెందినవారు

ఇంతకు పూర్వం ఈ అంశం పార్లమెంటులో చర్చకు వచ్చినప్పుడు ఏ శాఖ నుండి ఈ మొత్తాన్ని తీశారు ఏ శాఖాలో జమకట్టారు ఇంతకుపూర్వం ఇటిపోస్ సంబంధాలు ద్వారా ఎన్నిసార్లు డబ్బు తీసుకున్నారో తెలుపవలసినదిగా కోరగా సమాధానం ఇవ్వడం జరుగలేదని స్పీకర్ ఫిల్టాన్‌రాజ్యసభ అధ్యక్షులు పాఠకుడు ఈ సభ్యులు లేఖలు వ్రాశారు

తూర్పుబెంగాల్‌లో ఎన్నికైన ప్రతి ఘులకే ప్రభుత్వాధికారం

కెనడా ప్రభుత్వం సూచన

ఆట్టావా, జూన్ 17 (ఎ ఎఫ్ పి)

ఎన్నికైన ప్రజాప్రతినిధులకు పరిపాలనాధికారాన్ని అందజేయటంద్వారా పాకిస్తాన్ సంక్షోభానికి పరిష్కార మార్గమని కెనడా ప్రభుత్వం భావిస్తున్నదని కెనడా విదేశాంగశాఖ మంత్రి మిచ్చెల్ షార్ప్ నిన్న పార్లమెంటులో అన్నారు

తూర్పు బెంగాల్‌లోని సామూహిక హత్యల విషయంలో పాకిస్తాన్ ఏం సమాధానం చెప్పగలదుంది అని అడిగిన ప్రశ్నకు సమాధానంగా తూర్పు విషయంలో పాకిస్తాన్ ప్రభుత్వాన్ని ప్రశ్నించడం లేదని మిచ్చెల్‌షార్ప్ అన్నారు

తూర్పుబెంగాల్ శరణార్థులకు కెనడా సహాయాన్ని గూర్చి పశ్చిమాదిశ మధ్యలో పార్లమెంటులో చెప్పదలచానని షార్ప్ అన్నారు

తూర్పు పాకిస్తాన్‌లో ప్రజలు భయభ్రాంతులై ఉన్న ఎన్నికైన ప్రతినిధులకు ప్రభుత్వాన్ని అప్పగించటమే ఈ సమస్యకు పరిష్కార మార్గమని ఆయన అన్నారు

సి.బి.ఐ. దర్యాప్తు ముగిస్తేనే జాన్సన్‌పై చర్యకు అవకాశం

ఖనిజతైల, సహజవాయు కమిషన్ వ్యవహారంలో పి. సి. సేథీ ప్రకటన

న్యూఢిల్లీ జూన్ 17 (యు ఎన్ ఐ)

ఏబదిలక్షల రూపాయలగల్లంతు కేసుతో సంబంధంఉన్న ఖనిజతైల సహజ వాయువుల కమిషన్ మాజీ అధ్యక్షుడు ఎల్. ఇ. జాన్సన్‌పైనగానీ, తదితర అధికారులపైగాని కేంద్ర నేర పరిశోధక శాఖ దర్యాప్తు పూర్తి అయిన తర్వాతనే చర్య తీసుకొనే విషయం పరిశీలిస్తామని పెట్రోలియం రసాయనాలశాఖ మంత్రి శ్రీ పి. సి. సేథీ నేడు లోక్‌సభలో ప్రకటించారు

ఈ విషయంపై ప్రతిపాదించిన సావధాన తీర్మానంపై చర్చ సందర్భంగా సభ్యులందరూ ఏకీకంఠంతో శ్రీ జాన్సన్‌ను సస్పెండ్ చెయ్యాలని కోరగా, కేంద్ర నేర పరిశోధక శాఖ జవాబుదారీని అడుగనిచోట వేసినప్పుడే అలాంటి చర్యను తీసుకోవడం సాధ్యం కాగలదని శ్రీ సేథీ అన్నారు. ఖనిజ తైలమలు సహజ వాయువుల కమిషన్ పదవి అస్సాంలో రెండు లేయాకు సంస్థానాలను ఇరిక్కు కెయ్యడంలో జాన్సన్‌కు ఎంతవరకు ప్రమేయం ఉన్నదో కేంద్ర నేర పరిశోధక శాఖ నివేదిక అందితే తప్ప చెప్పడం సాధ్యంకాదని ఆయన వివరించారు

ప్రాథమిక దర్యాప్తులను పూర్తి చెయ్యడం అయిపోయినదని పరిశీలిస్తే సాక్ష్యాధారాలను ఇప్పుడు నేరపరిశోధకశాఖ సేకరిస్తున్నదని సభ్యులకు ఆయన హామీ ఇచ్చారు. నివేదిక అందగానే ఈ వ్యవహారానికి బాధ్యులైన అధికారులందరిపైన చర్యలు తీసుకోగలమని ఆయన పార్లమెంటుకు పర్యవసాన త్వరగా ముగించవలసినదిగా నేరపరిశోధక శాఖను కోరినట్లు కూడా ఆయన ప్రకటించారు. తేయాకు సంస్థానాల కొనుగోలు ప్రభుత్వ ప్రోత్సాహంవలనే జరిగినదనీ, నిరసనలను రద్దుచేయడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని కొందరు సభ్యులు చేసిన ఆరోపణను ఆయన ఖండించారు. ఎవరు నేరము చేసినప్పటికీ తేలినా శిక్షిస్తామని ఆయన హామీ ఇచ్చారు.

పార్లమెంటు ఆమోదించిన చట్టంకింద ఏర్పాటైనట్టి ఖనిజతైలమలు, సహజ వాయువుల కమిషన్ ముందుగా ప్రభుత్వానుమతి లేకుండా 60 లక్షల రూపాయలదాకా ఈ కమిషన్ ఖర్చు చేయవచ్చు కొనుగోలు అయిన కమిషను పాత్రులను అడుగుతూ జరిగినది అందుకని శ్రీ రామేశ్వర్ ఆంతియాగుగాని, నుదిలవరి జైనాగాని సంతృప్తి పరచడానికి ప్రభుత్వం ఒత్తిడిచేసి ఈ కొనుగోలు జరిపించినదన్న ఆరోపణ పూర్తిగా సత్యం కాదని, మాజీ పార్లమెంటు సభ్యుడు ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తేగానే ప్రభుత్వం సి.బి.ఐ దర్యాప్తునకు ఉత్తర్వు చేసినది.

ఈ సమస్యను ప్రస్తావించిన అధికార కాంగ్రెసు సభ్యుడు శ్రీ శశిభూషణుకు సమాధానం చెబుతూ శ్రీ సేథీ వైశ్యన్నిటిని పరిశీలించినమీదట సచివాలయస్థాయి దర్యాప్తు వల్ల లాభంలేదని అభిప్రాయానికి వచ్చిన కారణంగానే ప్రభుత్వం సి.బి.ఐ. దర్యాప్తునకు ఉత్తర్వు చేసినదని చెప్పారు.

శ్రీ జాన్సన్‌ను ఇంతవరకు సస్పెండు చెయ్యనందుకు స్వతంత్రపార్టీ సభ్యుడు శ్రీ ఎం. కె. దేవ్ ప్రభుత్వాన్ని విమర్శించారు. సి.బి.ఐ. దర్యాప్తు జరిగేవరకు జాన్సన్‌ను సస్పెన్షన్‌లో ఉంచాలని ఆయన కోరారు.

అవామీలీగ్‌తో రాజీ ద్వారా బంగ్లాదేశ్ సమస్య పరిష్కారం సాధ్యం

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి స్పష్టీకరణ

న్యూఢిల్లీ జూన్ 17 (పి టి ఐ)

మన దేశానికి వచ్చిన 80 లక్షల మంది బంగ్లా దేశ్ శరణార్థులను తిరిగి వారి దేశానికి పంపడానికి ప్రభుత్వంకృత నిశ్చయమై ఉన్నదని, అతే వారిని పంపివేయడానికి కొంత వ్యవధి పట్టవచ్చునని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ నేడు ప్రకటించారు

బంగ్లా శరణార్థులకు శాశ్వతంగా మన దేశంలో ఉండజేరనేదియదారమైన అంశమని ఆమె అన్నారు

బంగా దేశ్ నుండి పెద్దపెట్టున మన దేశానికి శరణార్థులు రావడంవల్ల దేశ ఆర్థిక వ్యవస్థపైన ఇతర తాకిలుగుతున్న పరిణామాలను గురించి ఆమె పత్రికా సంపాదకులతో చర్చించారు. బంగ్లా దేశ సమస్యను రాజకీయంగా పరిష్కారానికి ప్రపంచ రాజ్యాలు కృషిపడాలని ఈ పాంతంలో యుద్ధజ్వాలలు చెలరేగకుండ చూడాలని ప్రధాని అన్నారు

రాజకీయ పరిష్కారం కుదిరే అవకాశాలు ఎట్టి పరిస్థితిలోనూ ఉన్నదని ఆశిస్తున్నది పత్రికా సంపాదకులు ప్రశ్నించగా మొదట్లోనే అన్ని దేశాలు పాకిస్తాన్‌పై ఒత్తిడి తెచ్చినట్లయితే పరిష్కారం సూర్యమైనదేనని ఇప్పటికీ పరిస్థితి అనేకాలు పూర్తిగా పుయ్యం కాలేదని పరిష్కారం సాధ్యమైనదని తాను తలుస్తున్నామన్నారు తూర్పు బెంగాల్‌లో జరిగిన ఎన్నికలలో గెలిచిన షేక్ ముజిబుర్ రహమాన్ నాయకత్వంలోకల అవామీలీగ్ నాయకులతో పాకిస్తాన్ ప్రభుత్వం రాజకీయ పరిష్కారానికి కొంత ముందుకు రావలసిన్నదని శ్రీమతి గాంధీ అభిప్రాయపడినారు

బంగ్లాదేశ్ పరిణామాలు భారతదేశానికి బాగా ఆందోళనను కలిగిస్తున్నాయని ఆమె శ్రీ హరిప్రసాద్‌ను ఉటంకిస్తూ అరకుచేసిన అరకుచేసి నేలివరకు కోరుఆఫీసులో ఇంచారు లెయిల్‌మీద విరుచుకుపడ్డారు శ్రీ హరిప్రసాద్ చెప్పుకున్న దరఖాస్తులను మాజీమంత్రులుకోరు ప్రొఫెసర్లు తిరస్కరించారు

శ్రీ హరిప్రసాద్‌ను మాజీస్పీకర్ ముందు నిర్బంధించిన పోలీసు అధికారులు మాజీ మంత్రులకు ఒక విజ్ఞప్తి చేసారు ఆయన ఈ సందర్భంగా అనేక రికార్డులనూ, దూర ప్రదేశాలలోని అనేకమంది వ్యక్తులనూ పరిశీలించవలసి యున్నదనీ అందువల్ల ఈ రిమాండ్ గడువు ఈ నెలాఖరువరకూ పొడిగించాలని కోరారు.

హరిప్రసాద్ పూర్వచరిత్రను గూర్చిన నివేదికను పోలీసు అధికారులు మాజీస్పీకరుకు సమర్పించారు

ట్రాక్టరు ప్రమాదంలో ఇద్దరి మృతి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 17

విశాఖపట్టణం జిల్లా అనంతగిరికి ఒక కిలోమీటర్ దూరంలోగల పూట్‌లోద్దపై నిన్న ఒక ట్రాక్టరు రోడ్డు ప్రక్కనగల గోడకు ఢీకొని ఇందకంలో పడటంవల్ల దానిలో ప్రయాణిస్తున్న ట్రాక్టర్ డ్రైవరు ఒక ఉద్యోగి వెంటనే చనిపోయారు

ఆ ట్రాక్టరులో ప్రయాణిస్తున్న ఒక అధికారి ఈ ప్రమాదంలో బయటపడినారు. ఈ ట్రాక్టరు గనులు బాగా పర్యవేక్షణలోనిది

ఠాకూర్ హరి ప్రసాద్ రిమాండ్ గడువు ఈనెల 30 వరకూ పొడిగింపు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 17

ఆంధ్రప్రదేశ్ పీపుల్స్ ఫ్రంట్ గౌరవ కార్యదర్శి శ్రీ ఠాకూర్ వి హరిప్రసాద్‌ను జుడిషియల్ రిమాండ్‌లో ఉంచే వ్యవధిని నగర అదనపు మెట్రోపాలిటన్ శ్రీ వి. వి. నారాయణరెడ్డి ఈనెల 30వ తేదీ వరకూ పొడిగించారు నేడు ఈ తీర్పు వెలువరించారు

నిధుల గండాలు, మోసం అభియోగాలు, బొగ్గరసీదుల స్వాధీనపరచడం ఆరోపణపై నేర పరిశోధనశాఖ వారు శ్రీ హరిప్రసాద్‌ను ఈనెల 11వతేదీన అరకులోయ నేలివరకు కోరుఆఫీసులో ఇంచారు లెయిల్‌మీద విరుచుకుపడ్డారు శ్రీ హరిప్రసాద్ చెప్పుకున్న దరఖాస్తులను మాజీమంత్రులుకోరు ప్రొఫెసర్లు తిరస్కరించారు

శ్రీ హరిప్రసాద్‌ను మాజీస్పీకర్ ముందు నిర్బంధించిన పోలీసు అధికారులు మాజీ మంత్రులకు ఒక విజ్ఞప్తి చేసారు ఆయన ఈ సందర్భంగా అనేక రికార్డులనూ, దూర ప్రదేశాలలోని అనేకమంది వ్యక్తులనూ పరిశీలించవలసి యున్నదనీ అందువల్ల ఈ రిమాండ్ గడువు ఈ నెలాఖరువరకూ పొడిగించాలని కోరారు.

హరిప్రసాద్ పూర్వచరిత్రను గూర్చిన నివేదికను పోలీసు అధికారులు మాజీస్పీకరుకు సమర్పించారు

నందితుడైన హరిప్రసాద్ 1960నుండి హైదరాబాద్‌లో నివసిస్తున్నారు. ఆయన కొలువు ఒక ఇంజనీరింగ్‌లో సేల్స్‌మన్‌గా పనిచేసూ సికిందరాబాద్‌లోని ఒకస్థలంలో నెలకు 15 రూపాయలు అద్దెచెల్లిస్తూ ఒక గదిలో ఉండేవారు.

1969 డిసెంబరులో హరిప్రసాద్

(మిగతా 2వ పేజీలో)

అత్యవసర పరిస్థితికి అనుగుణంగా బెంగాల్‌లో చర్యలు

కలకత్తా, జూన్ 17 (యు ఎన్ ఐ)

ఇటీవలి ఎమర్జెన్సీలో బంగ్లాదేశ్ నుండి వచ్చిపడుతున్న శరణార్థుల వల్ల ఉత్పన్నమౌతున్న క్లిష్ట సమస్యలను ఎదుర్కొనడానికై అత్యవసర పరిస్థితి ప్రకటనకు నాందిగా చేయాలనదగిన అన్ని తీవ్రచర్యలను పశ్చిమబెంగాల్ ప్రభుత్వం చేపట్టనదం సంతోషం

శరణార్థుల ప్రవాహం ఏం ఉత్పన్నమైన సామాజిక ఆర్థిక సమస్యలను యుద్ధ సన్నాహాల రీతిలో ధైర్యంగా ఎదుర్కొనవలసి ఉన్నదని ఆదికార ప్రతినిధి నేడు విలేకరులకు చెప్పారు.

తదనుగుణమైన వివిధ చర్యలను ప్రభుత్వం పరిశీలిస్తున్నట్టు ఆయన పేర్కొన్నారు.

ఢాకాలో ప్రపంచ బ్యాంకు బృందంపై బాంబు దాడి

వాషింగ్టన్, జూన్ 17 (పి టి ఐ)

ఢాకాలో గత గురువారంనాడు ప్రపంచ బ్యాంకు బృందం బాయు ఉయు ప్రమాదంలో బ్యాంకు బృందం కొందరి తప్పించుకున్నట్టు న్యూయార్క్ టైమ్స్ ప్రకటించింది.

హైదరాబాద్, తిరుపతి నాగార్జునసాగర్ మధ్య విమాన సర్వీసు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 17

వచ్చేవేసవిలోగా హైదరాబాద్‌నాగార్జున సాగర్ తిరుపతి మధ్య విమాన సర్వీసును ఏర్పాటు చేస్తారు. కేంద్ర ప్రభుత్వ పౌర విమానయాన మంత్రి డాక్టర్ కరణ్ సింగ్‌తో అనే ఇటీవల దిల్లీలో సంప్రతించిన తర్వాత ఈ నిర్ణయం జరిగినట్టు రాష్ట్ర యోజన శాఖమంత్రి శ్రీ పి. శివశంకర్ నేడు తెలిపారు

బాగ్యనగరసాగర్ తిరుపతిలలో విమానాశ్రయాల ఏర్పాటుకు తగు ప్రాథమిక చర్యలను తీసుకుంటున్నట్టు ఆయన తెలియచేశారు.

తిరుపతి విమానాశ్రయంలో కొత్త టెర్మినల్ భవనం నిర్మాణం పనులు నిర్ణీత కాలంలో పూర్తి చేయిస్తే దానికి కేంద్ర ప్రభుత్వం అంగీకరించినదని శ్రీమతి శోభనాద్రీశ్వరి తెలిపారు.

మంత్రిని ప్రశ్నలు అడగ నిరాకరించడం ద్వారా అసంతృప్తి ప్రకటన

రాజ్యసభలో స్వతంత్రపార్టీ సభ్యుల వినూత్న పద్ధతి

న్యూఢిల్లీ, జూన్ 17 (యు ఎన్ ఐ)

మంత్రిని ప్రశ్నలందగ నిరాకరించి, తమ అసంతృప్తిని ప్రకటించడానికి స్వతంత్రపార్టీ సభ్యులిద్దరు నేడు ఒక నూతన పద్ధతికి నాంది పలికారు

సభాధ్యక్షుల పక్షపాతంతో వ్యవహరిస్తూ, మొదట అధికార కాంగ్రెసు సభ్యుని పిలిచిన తర్వాతగాని తమను పిలువడం లేదని వారు ఆరోపించారు.

ఢిల్లీలోని పహార్‌గంజ్ రైల్వే స్టేషనులో జూన్ 14న జరిగిన అగ్ని ప్రమాదాన్ని గురించి ప్రతిపాదించిన సావధాన తీర్మానంపై చర్చ సందర్భంగా ఈ విషయం ఉత్పన్నమైనది

సావధాన తీర్మానాన్ని శ్రీ దయాభాయి పటేల్ (స్వ). శ్రీ ఎం. కె. మోహతా(స్వ). శ్రీ అర్జున్‌అరోరా (అధికార కాం) ప్రతిపాదించారు

రైల్వేశాఖ ఉపమంత్రి శ్రీ మహమ్మద్ షఫీ ఖురేషీ ప్రమాద సంఘటనపైన ప్రకటనను చదివిన తర్వాత ఉపాధ్యక్షుడు శ్రీ బి. డి. జత్తిగేరి మొదట శ్రీ అర్జున్ అరోరాను ప్రశ్నలు అడగడానికి పిలిచారు

శ్రీ అరోరాపై ప్రశ్నలపై ప్రశ్నలను వేస్తుంటే శ్రీ మోహతాలేచి శ్రీ అరోరా కన్నా ముందు తనను పిలువవలసిందని గుర్తుచేశారు శ్రీ అరోరా ముగించిన తర్వాత శ్రీ మోహతాను పిలిచారు. ప్రతిపక్ష సభ్యులను లెక్కచెయ్యడం లేదని, అధికార కాంగ్రెస్ వారికి ప్రశ్నలు అడిగే విషయంలో ప్రాధాన్యత ఇస్తున్నారని ఆరోపిస్తూ శ్రీ మోహతా ప్రశ్నలు వేయడానికి నిరాకరించారు. శ్రీ దయాభాయి పటేల్‌కూడా లేచి అధ్యక్ష స్థానంలో ఉన్నవారు అధికార కాంగ్రెస్ పట్ల పక్షపాతంతో వ్యవహరిస్తున్నారని ఆరోపించి ప్రశ్నలు అడగడానికి నిరాకరించారు.

అన్ని పార్టీలకు సమాన అవకాశం ఇస్తున్నానని శ్రీ జత్తిగేరి చెప్పి వ్యవహారాసం సభ్యులకు సంతృప్తి కలిగించినదన్న ఆరోపణ పూర్తిగా సత్యం

(మిగతా 5వ పేజీలో)

ఆర్ట్స్ కాలేజీలో ప్రవేశానికై దరఖాస్తు చేసే గడువు పొడిగింపు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ జూన్ 17

ఉస్మానియా యూనివర్సిటీ అర్ట్స్ కళాశాలలో బి. ఏ. మొదటి సంవత్సరంలో ప్రవేశాన్ని కోరేవారు దరఖాస్తులు పంపే గడువు ఈ నెల 25వ తేదీ వరకు పొడిగించారు

ఇదివరలో దరఖాస్తులేని ప్రవేశం పొందనివారుకూడా మరలదరఖాస్తు పంపుకొన వచ్చునని, పాత దరఖాస్తులు పరిగణించరనీ యూనివర్సిటీ ప్రకటన తెలియజేసింది

'తిమ్మారెడ్డి కుమార్తె వివాహానికి ప్రత్యేక సౌకర్యాలు కల్పించలేదు'

తిరుపతి దేవస్థానం బోర్డు అధ్యక్షుని వివరణ

హైదరాబాద్, జూన్ 17 (పి.టి.ఐ)

తిరుమల, తిరుపతిలలో జరిగిన పెళ్ళిళ్ళు ఆయా పెళ్ళివారి అభ్యర్థనపై కుర్చీలు భోజనాల దేవుళ్ళు, పాత సామగ్రి, విద్యుద్దీపాలంకరణ సామగ్రి వైకుంఠ సెట్, టార్పాలిన్లను తిరుమల తిరుపతి దేవస్థానం సంపరాయడం అనే ఆచారం ఉన్నదని దేవస్థానం ట్రస్టీల బోర్డు అధ్యక్షులు శ్రీ టి. రంగరాజా నేడిక్కడ ప్రకటనలో పేర్కొన్నారు. వివాహాలు జరుపుకోవడానికి వచ్చే పెళ్ళివారి కందరికీ అలాంటి సౌకర్యాలు ఎల్లప్పుడు సంవత్సరాలతరబడి కల్పిస్తున్నారనీ, ఆ సామగ్రిని వెళ్ళినారు. తిరుపతికి తిప్పుకోవటం సాధ్యంకాదని ఆయన వివరించారు

"దేవస్థానం సౌకర్యాలు, సాధనసంపత్తిని రావ్ర దేవస్థానం తి శ్రీ పి. తిమ్మారెడ్డి తన పుత్రిక వివాహం సందర్భంలో దుర్వినియోగపరిచారని కొన్ని పత్రికలలో వెలువడిన వార్తలపై వ్యాఖ్యానిస్తూ, దేవస్థాన సంప్రదాయాలకు అనుగుణంగానే పర్మిషన్, పోతనసామగ్రిని దయాణా సరుపోయాలు లభించేయడం జరిగింది" అని ఆయన వివరించారు

శ్రీ నిదయ్యనాయుడు అనే దేవస్థాన ట్రస్టీలలోర్డు సభ్యుడు ఏ తీకలకు ప్రకటన చేసేముందు తనను కనీసం సంప్రదించవలసిందని ఆయన అన్నారు ఇలాంటి సంప్రదాయాలు దేవస్థానం పాటించే సంప్రదాయం అందరికీ తెలియదని శ్రీ రంగరాజా అన్నారు

ఇటీవల జరిగిన దేవస్థాన సామగ్రిలు చెడిపోవడం, గలంపైన బాటి ఖరీదు వసూలు చేయడం ఆరుగుతుంటాయని, అలాగే దయాణా సౌకర్యాలు కల్పించినప్పుడు నిర్ణీత బాడీలు వసూలుచేయడం ఆరుగుతుం

(మిగతా 5వ పేజీలో)

చక్కెర ధర తగ్గినదని మంత్రి ప్రకటించడంపై లోక్‌సభలో రభస

న్యూఢిల్లీ, జూన్ 17 (యు ఎన్ ఐ)

పంచదారపై కంట్రోలును తొలగించిన తర్వాత ధర పెరుగలేదని నేడు లోక్‌సభకు తెలుపడంపై కమ్యూనిస్టుపార్టీ అనుసంధానకర్తలు వ్యవసాయ శాఖ సహాయమంత్రి షేరింగ్‌ను తీవ్రంగా విమర్శించారు ఈ అంశంపై కొంతసేపు రభస జరిగినది.

మంత్రి మార్కెట్‌కువెళ్ళి పంచదార కొనలేదని అందువల్ల పంచదారధర తగ్గినదని ఆయన సభకు తప్పుడు సమాచారం ఇచ్చారని ఇపాక్ సంఘాలు ఆరోపించాయి

స్పీకర్ ధిల్లాన్ పంచదార విషయంలో నున్నితమైనదని మంత్రి మాట్లాడటానికిముందు జాగ్

పంచాంగం

శుక్రవారం, జూన్ 18

స్వస్తిశ్రీ చాంద్రమాన పరీధావి నామ సంవత్సర క్షేత్ర కృష్ణ దశమి మధ్యాహ్నం గం 1-08ని॥ వరకు, తదుపరి ఏకాదశి. రేవతి ఉదయం 8-8 ని॥ వరకు తర్వాత అశ్విని వర్జ్యం రాత్రి గం. 2-51 ని॥ నుండి గం. 4-21 ని॥ వరకు

దినమంతయు సర్వసాధారణముగా శుభము.

ఉదయము ఏకాంత వ్యాపారప్రారంభమునకు, ప్రయాణములకు, ఉద్యోగ ప్రయత్నములకు, స్పెక్యులేషన్‌కు, క్రీడారంగ సంబంధ విషయములకు, గృహ వసతియందు మార్పులకు బంధు మిత్రులనుండి సహాయాపేక్షకు శుభము

మధ్యాహ్న పాయంసమయము వ్యాపారసంబంధ విషయములకు, సంగీత, నాటక, చలనచిత్రరంగ సంబంధ విషయములకు, ప్రయాణములకు ఉద్యోగ ప్రయత్నములకు, స్పెక్యులేషన్‌కు, విహారంగ సరదాలకు, శుభము.

వ్యాపారరంగం:- వెండిబంగారములు, స్థాతువు, షేరు ధర హెచ్చును మానెలు, నూనెగింజలు ప్రతి జనవరి యధాతథముగా నుండును.

ఆంధ్రభూమి

శుక్రవారం, 18 జూన్ 1971

దృఢమైన విధానం కోసం అన్వేషణ

బాంగ్లాదేశ్ శరణార్థులకు ప్రపంచ రాజ్యాలన్నీ సహాయం చేయాలని ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్‌గారు మరోసారి విజ్ఞప్తి జారీ చేశారు. సుమారు నెల రోజుల క్రితం ఆయన ఇటువంటి విజ్ఞప్తినే తొలిసారిగా జారీ చేశారు. ఇప్పుడు మళ్లీ జారీ చేశారు. అంతటితో ఆగకుండా తమ అధ్దినాబాబా యాత్రను వాయిదా కూడా వేసుకున్నారు. లక్షలాది మంది శరణార్థులు ఇబ్బంది పడుతూ ఉంటే వారి నంగతేదో ముందు చూడటం నా ధర్మం అని ప్రకటించారు.

ఉథాంట్ విజ్ఞప్తి ప్రభావమో, సర్దార్ స్వరణ్‌సింగ్‌గారి మంతనాల మహాత్మ్యమో కాని శరణార్థులకు సహాయ మందజేసే కార్యక్రమంలో చెప్పుకోదగిన బాధ్యత వహించడానికి అమెరికా అధ్యక్షుడు నిక్సన్ సంసిద్ధతను ప్రకటించారు.

అయితే బాంగ్లాదేశ్ సమస్యలో జోక్యం చేసుకోదుదన్న వారి నిర్ణయంలో మాత్రం మార్పు కనిపించదు. దీనికి రాజకీయ పరిష్కారం సాధించాలన్నది అమెరికా అభిప్రాయమైనట్లు వెల్లడైనది.

సర్దార్ స్వరణ్‌సింగ్‌గారు శరణార్థులు అనంతంగా వస్తున్నందున భారతదేశం ఎదుర్కొంటున్న సమస్యలను చాలా నిక్కచ్చిగా చెప్పారని దౌత్యవర్గాల వారు తెలిపారు. ప్రెసిడెంట్ నిక్సన్ మాత్రం అంతా విన్నారేకాని ఇది చేస్తామనికాని ఇది చెయ్యబోమని కాని ఇదమిత్థంగా ఏమీ చెప్పలేదు సానుభూతి మాత్రం అవరిమితంగా కురిపించారు. ఎంత ధన సహాయం చేసినా భారతదేశం ఎదుర్కొంటున్న ఇబ్బందిని నివారించడం సాధ్యం కాదన్న భావం అమెరికా అధికారవర్గాలవారు వెల్లడించారు. బాంగ్లాదేశ్‌ను స్వతంత్ర రాజ్యంగా గుర్తించి పాకిస్తాన్ విచ్ఛిత్తికి అంగీకరించాలని ఆశించడం గొంతెమ్మకోరిక కాగలదని కూడా అభిప్రాయం వ్యక్తం చేశారు.

అంటే సర్దార్ స్వరణ్‌సింగ్‌గారి ప్రపంచ యాత్ర, ఆయన వాదనావటిమ కూడా సమస్యను ఉన్నచోటి నుండి కదలించలేక పోయాయన్నది స్పష్టమవుతున్నది. వివిధ రాజ్యాల నాయకులతో తాము జరిపిన చర్చల గురించి స్వరణ్‌సింగ్‌గారు ఢిల్లీకి అప్పుడే ఒక నివేదిక పంపారని, దానిపై మంత్రివర్గానికి చెందిన రాజకీయ వ్యవహారాల కమిటీ పరిశీలన జరుపుతున్నదని వార్త వచ్చినది. జరిపి ఏమి నిర్ణయం తీసుకుంటారో చూడవలసి ఉన్నది.

శరణార్థులు ఈ విధంగా అసంఖ్యాకంగా తరలివస్తూంటే భారతదేశం చూస్తూ ఊరుకోబోదని, తగు చర్య తీసుకుంటుందని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ చాలా రోజుల క్రితమే హెచ్చరించారు. ఆ తర్వాత కనీసం 15లక్షల మంది శరణార్థులు కొత్తగా సరిహద్దులు దాటి వచ్చినట్టు అధికార వర్గాల ద్వారానే తెలుస్తున్నది మరి సమస్యను ఎదుర్కోడానికి ప్రధాని తీసుకోదలచిన చర్య నంగతేమిటి? తగు సమయం వచ్చినప్పుడు అన్న మాట ఆమె ఉపయోగించినమాట వాస్తవమే. ఆ సమయం ఇంకెప్పుడువస్తుంది.

ప్రపంచ రాజ్యాలు పాకిస్తానీ సైనికనియంతపై ఒత్తిడివేసి బాంగ్లాదేశ్‌లో కిరాతక చర్యలకు స్వస్తి చెప్పిస్తాయని, అప్పుడు శరణార్థులు స్వదేశానికి తిరిగి వెళ్ళడానికి అనువైన వాతావరణం ఏర్పడుతుందని ప్రధాని ఆశించారు. సిలార్చిలో ఆమె ఆ మాటే అన్నారు కూడా. కాని ఢిల్లీకి తిరిగివచ్చిన తర్వాత ఆమె తమ అభిప్రాయం మార్చుకున్నారు. అంటే స్వరణ్‌సింగ్‌గారి ప్రయత్నాల ఫలితం ఆమెకు అప్పటికే తెలిసి ఉండాలి. అందుకే ఏం లాభం కనిపించడం లేదన్నారు. అయినప్పటికీ ముందు చర్య ఏ మిటి అనేది నిర్ణయించుకోలేక పోతున్నారు.

బుధవారంనాడు లోక్‌సభలో శరణార్థుల సమస్యపై జరిగిన స్వల్ప వ్యవధి చర్చ ప్రభుత్వానికి బాంగ్లాదేశ్ సమస్యపట్ల నిర్దిష్టమైన విధానమేమీ లేదని మరోసారి స్పష్టపరచినది. కార్మిక పునరావాసశాఖ ఉపమంత్రి శ్రీ బలగోవిందవర్మగారు సమాధానమిస్తూ ఆరునెలలలో పరిస్థితి బాగుపడుతుందని శరణార్థులు స్వదేశానికి తిరిగి వెళ్ళి పోతారని ఆశాభావం ప్రకటించారు. సభ్యులు ఆయనను అంత సులభముగా తప్పుకోనివ్వలేదు. వత్తిడి వర్షం కురిపించారు. ప్రపంచ ప్రజాభిప్రాయానికి పాకిస్తాన్ లొంగక తప్పదన్న భావాన్నే ఆయన మళ్ళీ వెలిబుచ్చారు. దీనితో సభ్యులు మరీ రెచ్చిపోయారు. శరణార్థులను శాశ్వతంగా ఇక్కడే ఉంచుకోలేమని శ్రీ వర్మ ఇనడంతో సభ్యులు ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని తీవ్రంగా ఖండించారు. స్పష్టమైన విధానంతో సభ ముందుకు రావాలని కోరారు.

ఒక వంక శరణార్థులు త్వరలో తిరిగి వెడతారని అంటూనే మరో వంక కోట్లకొలది రూపాయలు ఖర్చుపెట్టి వారిని దేశంలోని వేర్వేరు ప్రాంతాలకు తరలిస్తున్నారు సరిహద్దు ప్రాంతంలో నుండి మధ్యప్రదేశ్‌కు ఒక శరణార్థిని తరలించాలంటే సుమారు 40 రూపాయలు ఖర్చవుతాయని అంచనావేశారు. అంటే బీహార్, మధ్యప్రదేశ్, ఒరిస్సా తదితర ప్రాంతాలలో ఏర్పాటు చేస్తున్న శిబిరాలకు శరణార్థులను తరలించడానికి కనీసం ఐదుకోట్ల రూపాయలు ఖర్చవుతాయని అంచనా వేశారు ఎల్లకాలం వారిని పోషించలేము అని లోక్‌సభలో ఉపమంత్రి అన్నారు శరణార్థులను వెనక్కి నెట్టేసి పాక్ సైనికులు వారిని చిత్రవధ చేస్తుంటే చూడలేము అని రాజ్యసభలో ప్రధాని అన్నారు. బాంగ్లాదేశ్ సమస్యను పరిష్కరించడానికి దేనికైనా వెనుకాడము అని కూడా ప్రధాని అన్నారు. ఈ ప్రకటనలన్నిటినీ సమన్వయ పరచుకోవడం ఎలా? దేనికైనా ఒక కాలపరిమితి అంటూ ఉండాలికదా? మాటలకేం ఎంత తక్కగానైనా చెప్పవచ్చు. తాని అందుకు తగినట్టు దృఢ నిశ్చయంతో చర్యలు కూడా తీసుకోవాలి కదా?

ఠాకూర్ హరిప్రసాద్ రిమాండ్ గడువు

(1వ పేజీ తరువాయి)

ప్రారంభించిన "ఫ్రెమ్స్ పోర్డ్‌కలర్" పై ఆ తర్వాత మే నెలలో పోలీసులు దాడిజరిపి హైదరాబాద్ గాంధింగ్ చట్టంక్రింద ఆయనను మరొక వదమగ్గురిని అరెస్టుచేశారు

తర్వాత హరిప్రసాద్ రాష్ట్ర శాసనసభ్యులతో ప్రైవేటుగా ఉద్యోగంలో చేరి 1968లో అక్కౌంటెంట్‌గా ప్రమోషన్ పొందారు తర్వాత ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ క్రమక్రమంగా ఆ సంస్థ గౌరవకార్యదర్శి స్థానాన్ని ఆక్రమించారు

1968 లో వెల్‌ఫేర్ ఫండ్ ప్రారంభమైననాటినుండి శ్రీ హరిప్రసాద్ ఆ సంస్థకు గౌరవ కార్యదర్శిగా ఉంటూ పూర్తి అహం భావంతో సంస్థ పరిపాలనను, నిధులను, కార్యవర్గం అధికారాలను పూర్తిగా స్వాధీనం తీసుకొని పెద్దమొత్తాలు కాజేసి వెల్‌ఫేర్ ఫండ్ నిధులను గల్లంతు చేశారని పోలీసు అధికారులు తమ నివేదికలో వెలిడించారు

శ్రీ హరిప్రసాద్ గత సంవత్సరం మార్చిలో పెరిమీ స్టార్స్ నైట్ జరిపి అబద్ధపు లెక్కలనూ రసీదులనూ సృష్టించి పెద్దమొత్తాన్ని కాజేశారని కూడా పోలీసు అధికారులు తెలియజేశారు

వెల్‌ఫేర్‌ఫండ్ లాటరీలో 6 నుండి 14 వరకూ గల లాటరీల ప్రకారానికై ఉర్పుల 9 లక్షల 74 వేలు అయిందని ఉర్పుల వద్దులో చూపించారనీ ఇది నమ్మరాని విషయమనీ ఈ విషయంలో విచారణకై ఇంకా దర్యాప్తు జరుపుతున్నామనీ పోలీసు అధికారులు చెప్పారు

ఈదర్యాప్తులను పూర్తిచేయడానికుగాను ఇంకా కొంతకాలం శ్రీ హరిప్రసాద్‌ను కోర్టు ఆధీనంలో ఉంచడం అవసరమని వారు మాజిస్ట్రేట్‌ను కోరారు

శ్రీ హరిప్రసాద్ పక్షాన అడ్వకేట్ శ్రీ కె. వి. నరసింహారావు మాజిస్ట్రేటుకు విజ్ఞప్తిచేస్తూ పోలీసులు శ్రీ హరిప్రసాద్‌పై దాఖలుచేసిన చార్జిషీటు దాఖలు చేయడం జరిగింది కాబట్టి ఆయనను జైలుపై విడుదల చేయాలని కోరారు కాని ప్రాసిక్యూటర్ దానిని వ్యతిరేకిస్తూ పోలీసు అధికారులు అందజేసిన నివేదిక ప్రారంభ దశలోని చార్జిషీట్ మాత్రమేననీ ఇతర వివరాలకై ఇంకా దర్యాప్తు జరుగుతున్నదని, పూర్తి చార్జిషీట్ దాఖలుచేసే వరకూ శ్రీ హరిప్రసాద్‌ను కోర్టు ఆధీనంలోనే ఉంచాలనీ మాజిస్ట్రేట్‌ను కోరారు.

స్వరణ్‌సింగ్‌తో చర్చలలో ప్రెసిడెంట్ నిక్సన్ వౌనం

వాషింగ్టన్, జూన్ 17 (పి టి ఐ)

అమెరికాఅధ్యక్షులు నిక్సన్‌తో భారత విదేశ వ్యవహారాల మంత్రి స్వర్ణసింగ్ నిన్న సమావేశమైనప్పుడు బంగ్లాదేశ్ పరిణామాలపై భారత దృక్పథాన్ని వివరించారు. ఈ సమస్య పరిష్కారానికై అమెరికాతోసహా ప్రపంచరాజ్యాల నుండి భారత దేశం ఏమి ఆశిస్తున్నదో నిక్సన్‌కు ఆయన తెలిపారు.

స్వర్ణసింగ్ తెలిపినఅంశాలను నిక్సన్ ఆసక్తితో శ్రద్ధగా విన్నారని, బహుశ ఆయన బంగ్లాదేశ్ సమస్యపై ఎట్టి వ్యతిరేక అభిప్రాయాలను వెలిబుచ్చకపోయినా అమెరికా ఈ సంబంధంగా ఏమి చేయనున్నదీ ఎటి చర్యలు తీసుకోనదలుస్తున్నదీ తెలియపరిచినట్లు తెలుస్తున్నది

నిన్న స్వర్ణసింగ్ అమెరికా విదేశాంగ మంత్రి విలియం రోజర్స్‌ను కలుసుకొని మాట్లాడారు. అమెరికా అధ్యక్షులు నిక్సన్ బంగ్లాదేశ్ పరిస్థితిపై తమ అధికారులతో మాట్లాడినప్పుడు దీనిని రాజకీయంగా పరిష్కరించవలసినదే కాని ఎంత ధనాన్ని వెచ్చించినా భారతదేశం ఎదుర్కొంటున్న ఈ సమస్యను పరిష్కరించలేమని అన్నారని తెలిసినది.

స్వర్ణసింగ్ బంగ్లాదేశ్ సమస్యను ప్రపంచరాజ్యాలకు వివరించడానికి జరుపుతున్న పర్యటన సందర్భంగా ఇప్పటి వరకు రష్యా, పశ్చిమ జర్మనీ, ఫ్రాన్సు, కెనడా దేశాలను సందర్శించారు

రేపు స్వర్ణసింగ్ అమెరికా కాంగ్రెస్ నాయకులతో సంప్రతించుతారు.

నిక్సన్‌తో సమావేశానంతరం స్వర్ణసింగ్ ఇచ్చిన టెలివిజన్ ఇంటర్వ్యూలో అమెరికా విదేశాంగ శాఖ సహాయ మంత్రి నిక్సో భారత పాకిస్తాన్ దేశాలను సమానం చేస్తూ మాట్లాడటాన్ని, భారత దేశం ఓరిమి వహించాలని సలహా ఇవ్వడాన్ని ఖండించారు.

భారత దేశంపై వచ్చివడుతున్న బంగ్లాదేశ్ శరణార్థులను పాకిస్తాన్ పౌరులు భారతదేశంపై జరుపుతున్న దాడిగా వర్ణించారు అంతర్జాతీయంగా కొంత ఆర్థిక సహాయాన్ని ఇచ్చినా ఈ శరణార్థులను శాశ్వతంగా భారతదేశం స్వీకరించలేదని స్వర్ణసింగ్ స్పష్టం చేశారు.

బంగ్లాదేశ్ శరణార్థులు స్వదేశం వెళ్లిపోవడానికి తగిన పరిస్థితులను పాకిస్తాన్ ఏర్పరచని పక్షంలో భారత దేశం ఏమి చేస్తుందిః ఏదైనా సైనిక చర్యకు తలపడుతుందా? అనే ప్రశ్నకు స్వర్ణసింగ్ సమాధానాన్ని ఇవ్వలేదు.

నిక్సన్‌తో స్వర్ణసింగ్ సలుపబడి నిమిషాల సేపు మాట్లాడారు స్వర్ణసింగ్ తమ అమెరికా సందర్శన ఉద్దేశం శరణార్థులకు కేవలం సహాయాన్ని అర్థించడంకాదని తెలిపారు బంగ్లాదేశ్ శరణార్థులు పోవడానికి అంతర్జాతీయ మండలి సర్వసన్నద్ధ సమావేశం ఈ సమయంలో జరుగడం మంచిదేనని మండలి ప్రధానకార్యదర్శిఅలెగ్జాండర్ స్కాక్రిటరీ చెప్పారు

శరణార్థులు, ప్రజలు వలన పోవడం ప్రకృతి వైపరీత్యాలు అభివృద్ధి కార్యక్రమాలు మొదలైన విషయాలపై అంతర్జాతీయ మండలి సర్వసన్నద్ధ సమావేశం చర్చ జరుపుతుందనీ, పాకిస్తాన్ శరణార్థులసమస్య ప్రధానంగా పరిశీలనకు రావడం తర్వాతని ఆయన అన్నారు

స్వచ్ఛందసంస్థల అంతర్జాతీయమండలి ప్రధానకార్యాలయం జెనీవాలో ఉంది అంతర్జాతీయ రెడ్‌క్రాస్‌సంస్థతోసహా వివిధ దేశాలలోని సుప్రసిద్ధ సహాయకసంస్థలు మాదిరిపైగా ఈమండలిలో చేరిఉన్నాయి

జవుళిమిల్లులను జాతీయం చేసే యోచన లేదని రాజ్యసభలో మంత్రి ఎల్.ఎన్. మిశ్రా ప్రకటన

న్యూఢిల్లీ, జూన్ 17 (పి టి ఐ)

దేశంలోని జవుళిమిల్లులకోసం 17 లక్షలనుండి 19 లక్షలబేళ్ళవరకు ప్రత్తిని ప్రభుత్వం దిగుమతి చేసుకుంటుందని విదేశ వాణిజ్యశాఖమంత్రి శ్రీ ఎల్ ఎన్. మిశ్రా నేడు రాజ్యసభలో ప్రకటించారు.

ఇంతవరకు 10 లక్షల 55 వేలబేళ్ళ ప్రత్తిని ప్రభుత్వం దిగుమతి చేసుకున్నదని శ్రీ మిశ్రా తెలిపారు

దక్షిణాదిలో జవుళి పరిశ్రమ ఎదుర్కొంటున్న సంక్షోభ పరిస్థితిపై శ్రీ లోక్‌నాథ్ మిశ్రా, మరికొందరు సభ్యులు వేసిన ప్రశ్నలకు మంత్రి జవాబుచెబుతూ జవుళి మిల్లులను జాతీయంచేసే ప్రతిపాదన లేదని చెప్పారు ఆర్థికంగా దుస్థితిలోఉన్న జవుళి మిల్లుల నిర్వహణను జవుళిపరిశ్రమ జాతీయకార్పొరేషన్ చేపట్టాలన్నదే ప్రభుత్వ విధానమని చెప్పారు.

దక్షిణాదిలో అనేక జవుళిమిల్లులు ఆర్థికంగా చిక్కులలో ఉన్నాయని మంత్రి ఒప్పుకున్నారు. ఆ మిల్లుల పరిస్థితిని ప్రభుత్వం పరిశీలిస్తున్నది. కోయంబతూరులో కొన్ని మిల్లుల ఆర్థిక పరిస్థితిపై దర్యాప్తు పూర్తయిన తర్వాత ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకుంటుందని మంత్రి చెప్పారు. ఆ మిల్లుల నిర్వహణలో 49 శాతం పెట్టుబడిని తమిళనాడు ప్రభుత్వం భరించాలని కేంద్రంతెలియజేసినదని కూడా ఆయన చెప్పారు.

ఆర్థిక చిక్కులను ఎదుర్కొంటున్న మిల్లులను పెద్దమిల్లులలో విలీనం చెయ్యాలని శ్రీ లోక్‌నాథ్ మిశ్రా కోరగా, ఆ సూచనను మంత్రి త్రోసివుచ్చారు.

విజయనగరం తనిఖీలో టిక్కెట్లులేని ప్రయాణీకులనుండి 3వేలు వసూలు

కలకత్తా, జూన్ 17

రైళ్ళలో టిక్కెట్టులేని ప్రయాణాలను అరికట్టి ఈ దురాచార తీవ్రతనుఎదుర్కొవలసిన ప్రాముఖ్యతను ప్రజలకు తెలియజెప్పే ఉద్దేశ్యంతో ఆగ్నేయ రైల్వేకు చెందిన టిక్కెట్ల తనిఖీశాఖవారు విజయనగరంలో ఇటీవల మూడు రోజులపాటుసమగ్ర తనిఖీ ఏర్పాటు చేశారు.

ఈ దాడిలో టిక్కెట్లు లేకుండా ప్రయాణంచేస్తున్న 241 మందివ్యక్తులు పట్టుబడగా వారినుండి 8,025 రూపాయలు వసూలు చేశారు

లగేజీరుసుం చెల్లించకుండా కొనిపోతున్న ప్రయాణీకుల సామానులను తనిఖీ చేసి 170 రూపాయలు రైల్వేరుసుంక్రింద వసూలు చేశారు.

అవకతవక టిక్కెట్లతో ప్రయాణం చేస్తున్న 60 మందిప్రయాణీకులను అరెస్టు చేసి 600 రూపాయలవరకు గరిష్ఠ జుర్మానా విధించి చెల్లించనివారికి 90 రోజుల వరకు జైదుశిక్ష విధించారు.

శరణార్థుల సహాయార్థం భూటాన్‌లో నిధి సేకరణ

న్యూఢిల్లీ, జూన్ 17

తూర్పు బెంగాల్ నుంచి భారతదేశానికి వచ్చిన శరణార్థుల సహాయార్థం నిధిని సేకరించే నిమిత్తం భూటాన్‌లో అనేక ప్రత్యేక కార్యక్రమాలు, సభలూ, సమావేశాలు ఏర్పాటు చేస్తున్నారు. ఇవన్నీ కూడా భూటాన్‌రాజు పర్యవేక్షణ క్రింద జరుగుతున్నాయి రాజకుటుంబ సభ్యులు ఇంటింటికీ వెళ్ళి విరాళాలు సేకరిస్తున్నారు. ఇందు నిమిత్తం భూటాన్ రాజు అజమాయిషీ క్రింద వినోద ప్రదర్శనలు చలనచిత్ర ప్రదర్శనలూ, ఆటలపోటీలు మొదలయినవి నిర్వహిస్తున్నారు. ఒక నెలపాటు ఇలా విరాళాలు సేకరిస్తారు. ఈ కార్యక్రమం ఈ నెల 12వ తేదీన ప్రారంభం అయింది.

దేశమంతటా మొత్తం 46 కంపెనీలు రద్దు

న్యూఢిల్లీ, జూన్ 17

ఈ ఏప్రిల్ మాసంలో దేశంలో వివిధ రాష్ట్రాలు కేంద్ర పాలిత ప్రాంతాలకు చెందిన 46 కంపెనీలురద్దయ్యాయి. కంపెనీల రద్దుక్రింద సమాదు అయిన ఈ కంపెనీల కాలాకు మొత్తం చెల్లించిన మూలధనం 21 లక్షల రూపాయలు వీటిలో 18 లక్షలు చెల్లించినమూలధనంగల 26 కంపెనీలు రద్దు అయ్యాయి. 3 లక్షలు చెల్లించిన మూలధనంగల 21 కంపెనీలను 1956 కంపెనీలచట్టనిబంధనలక్రింద రద్దుచేశారు.

భారతదేశపు చక్కెర ఎగుమతులకు సౌకర్యం

న్యూఢిల్లీ, జూన్ 17 (యు.ఎన్.ఐ)

బ్రిటన్ ఆరు బిలోపాటుమ్మడిమార్కెట్ దేశాలు చేసుకున్న ఒప్పందంలో భారత దేశపు చక్కెర ఎగుమతులను కామన్‌వెల్త్‌లోని మిగతా వర్తమాన దేశాల ఎగుమతులకు వలె ప్రోత్సహించే విషయం ప్రస్తావించ లేదని ఆ పొరపాటును త్వరలో సరిదిద్దుతారని నేడు లోక్‌సభలో ఒక ప్రశ్నకు వ్యవసాయ శాఖ సహాయ మంత్రి షేరీసింగ్ వ్రాతమూలకంగా సమాధానం ఇచ్చారు

అఫ్జల్ సాగర్ కాలువ వెడల్పునకు సిఫార్సు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు, జూన్ 17

గత సంవత్సరం నగరంలో జల ప్రళయం సంభవించిన దరిమిలా మురుగు నీటి పారుదల పథకంపరిశీలనకు ప్రభుత్వం నియమించిన నిపుణుల సంఘం అఫ్‌జల్ సాగర్ కాలువను వెడల్పు చేయాలని సిఫార్సు చేసినట్లు తెలిసింది.

నిపుణుల సంఘం తన నివేదికను ప్రభుత్వానికి సమర్పించింది. నగరంలో సహజంగా ఉన్న కాలువలన్నింటికీ మరమ్మతులు చేయించాలని తన సంఘం సిఫార్సు చేసినట్లు తెలిసింది. ఈ సిఫార్సును గనుక ప్రభుత్వం ఆమోదిస్తే జారీపర్తాల వల్ల పొంగిపొరలుతూ ప్రవహించే సహజ కాలువలన్నింటినీ అడుపులోనికి తేగలుగుతారు.

నాగమయ్యకుంట, నల్లకుంటలద్వారా ప్రవహిస్తూ హుసేన్‌సాగర్ కాలువలో చేరే అంబర్‌టాంక్‌నాలా, ఈ పథకం క్రిందికివస్తుందని భావిస్తున్నారు

బుల్కాపూర్ కాలువను ఎగువ ప్రాంతంలో కొన్నికొన్నిచోట్ల మళ్ళింపజరగ మంచిదని కమిటీ సిఫార్సు చేసినట్టు భావిస్తున్నారు

వరదనీరు ప్రవహించే మురుగు కాలువలను శుభ్రంచేసే కార్యక్రమాన్ని నగర కార్పొరేషన్ తమకుతగా అమలు చేస్తోంది ఇందుకోసం ఇప్పటి 77 వేలు ఖర్చు చేస్తున్నారు. ఈ కార్యక్రమం ఈ నెలాఖరుకు పూర్తి అవుతుందని భావిస్తున్నారు.

అఫ్జల్‌సాగర్ కాలువను శుభ్రంచేసి మరమ్మతు చేసారు

ఈ కార్యక్రమాలను నలుగురు అసిస్టెంట్ ఇంజనీర్లు నిర్వహిస్తున్నారు. వీరి క్రింద 18 మంది సూపర్‌వైజర్లు పని చేస్తున్నారు. ఒక ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు దీనిని పర్యవేక్షిస్తున్నారు.

నగరంలో వరదనీరు ప్రవహించే కాలువల మొత్తందూరం 570 మైళ్లు ఉంటుందని అంచనా. నగర విస్తీర్ణం 80 చదరపు మైళ్లు.

పంజీ పోలీస్ అధికారి థామస్ మరణం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 17

రిటైరయిన పోలీస్ అసిస్టెంట్ ఇన్‌స్పెక్టర్‌జనరల్ శ్రీ ఎం.ఎల్. థామస్ నేటి మధ్యాహ్నం మరణించారు, కొంతకాలంగా ఆయన అనారోగ్యంతో ఉస్మానియా ఆస్పత్రిలో చికిత్స పొందారు.

స్వచ్ఛంద సంస్థల అంతర్జాతీయ మండలి త్వరలో సమావేశం

శరణార్థుల సమస్య ప్రధానంగా చర్చకు వస్తుందని ప్రకటన

జెనీవా జూన్ 17 (రాయిటర్)

ఈనెల 26వతేదీ నుండి న్యూయార్క్‌లో జరుగనున్న స్వచ్ఛంద సంస్థల అంతర్జాతీయ మండలి సర్వసన్నద్ధ సమావేశంలో ఇతర విషయాలన్నిటి కన్న తూర్పు బెంగాల్ శరణార్థుల సమస్య ప్రధానంగా చర్చకు వస్తుందని ఆ సంస్థ ప్రతినిధి ఒకరు నిన్న చెప్పారు.

మానవులు సృష్టించిన ఈ మహా ప్రమాదాన్ని నివారించే యత్నంలో స్వచ్ఛంద సంస్థలు తమ వనరులను పూర్తిగా ఉపయోగంలోకి తీసుకువచ్చి, సహాయ కార్యక్రమాలప్రాధాన్యక్రమాన్ని నిర్ణయించుకోవడానికి అంతర్జాతీయ మండలి సర్వసన్నద్ధ సమావేశం ఈ సమయంలో జరుగడం మంచిదేనని మండలి ప్రధానకార్యదర్శిఅలెగ్జాండర్ స్కాక్రిటరీ చెప్పారు

కాందిశీకులు, ప్రజలు వలన పోవడం ప్రకృతి వైపరీత్యాలు అభివృద్ధి కార్యక్రమాలు మొదలైన విషయాలపై అంతర్జాతీయ మండలి సర్వసన్నద్ధ సమావేశం చర్చ జరుపుతుందనీ, పాకిస్తాన్ శరణార్థులసమస్య ప్రధానంగా పరిశీలనకు రావడం తర్వాతని ఆయన అన్నారు

స్వచ్ఛందసంస్థల అంతర్జాతీయమండలి ప్రధానకార్యాలయం జెనీవాలో ఉంది అంతర్జాతీయ రెడ్‌క్రాస్‌సంస్థతోసహా వివిధ దేశాలలోని సుప్రసిద్ధ సహాయకసంస్థలు మాదిరిపైగా ఈమండలిలో చేరిఉన్నాయి

రైల్వేబోర్డు సభ్యుడుగా ఛటర్జీ నియామకం

న్యూఢిల్లీ, జూన్ 17

ఏ తిరంజన్‌లో రైలు ఇంజన్ల తయారీ కర్మాగారం జనరల్ మేనేజర్ శ్రీ హెచ్. ఎమ్. ఛటర్జీని రైల్వేబోర్డు సభ్యునిగానూ (మెకానికల్ విభాగం) రైల్వే మంత్రిత్వ శాఖలో పదవీరిత్యాకార్యదర్శిగానూ నియమించారు. పదవీ విరమణ చేసిన శ్రీ పి. సహాయస్థానే ఈయనను నియమించారు శ్రీ ఛటర్జీ 1937 లో రైల్వే శాఖలో చేరారు. రైలుఇంజన్లనిర్మాణానికి సంబంధించి బిటన్‌లో శిక్షణ పొందారు. 1967 లో రైల్వే బోర్డు (మెకానికల్ విభాగం) ఆదనపు సభ్యునిగానూ, ఈశాన్య రైల్వే మండలం జనరల్ మేనేజర్‌గానూ పనిచేశారు

సిరిసిల్ల ప్రాంతంలో అదనంగా ఇళ్ళ స్థలాల కోసం అభ్యర్థన

సిరిసిల్ల జూన్ 17

కరీంనగర్ జిల్లాలోని షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగల వారికి సహకార గృహ నిర్మాణ సంస్థ నుండి 1000 ఇళ్ళ నిర్మాణము కొరకు ప్రస్తుతము మంజూరీ ఇచ్చారు ఇందులో సిరిసిల్లనమితి గ్రామాలలో గంభీరావుపేటకు 76 మర్చెర్ల గ్రామానికి 30 ఇళ్ళ నిర్మాణము కొరకు ప్రస్తుతము మంజూరీ దొరికినది. ఈ విషయం నేరళ్ల నియోజక వర్గము శాసన సభ్యులైన జి భూపతి తెలియ జేసినారు. అయితే ప్రస్తుతము ఇవ్వబడిన మంజూరీ హరిజనుల ఇళ్ళ కొరత యేమాత్రము తీర్చజాలదని ఇంకా ఇండ్లు లేని హరిజనులందరికి ఇండ్ల నిర్మాణమునకు సత్వర కృషి జరగాలని ప్రభుత్వాన్ని ఆయన కోరినారు.

జనవాక్యం

ధర్మపురికి ఫోన్ సౌకర్యానికై విజ్ఞప్తి

ఆర్యా,

తెలంగాణాలోని పుణ్య క్షేత్రములలో ధర్మపురి ప్రసిద్ధిగాంచింది ఇది దాదాపు 10 వేల జనాభా కలిగి 72 గ్రామాలవారికి కేంద్రస్థలంగా ఉన్నది. ఈ గ్రామంలో టెలిఫోన్ లేక చాలా ఇబ్బందులు కలుగుతున్నవి అర్జంటుగా ఫోన్ చేయాలంటే జగిత్యాలకుగాని లక్ష్మెటిపేటకుగాని పోవలసి ఉంటుంది. ఎంతో శ్రమపడి 28 కిలోమీటర్ల దూరముపోయి ఫోన్ చేయాలంటే చాలా ఇబ్బంది కలుగుతున్నది

లోగడ అధికారులు పోస్టల్ డిపార్టుమెంటువారు, టెలిఫోన్‌శాఖ డైరెక్టర్ మొదలైనవారు వచ్చి సర్వేకూడా చేసారు గత మార్చివరకే పూర్తి చేస్తామని ఇంతవరకు ఎలాంటి చర్య తీసుకోలేదు. బడ్జెట్ కూడా మంజూరు అయిఉన్నది ధర్మపురి కన్న చిన్నచిన్న గ్రామాలు అయిన రాయికల్, ఉప్పునుడుగులలో ఫోన్ సౌకర్యము కలిగినారు ధర్మపురిలో ప్రతి సంవత్సరము జాతర ఉత్సవములు మార్చినెలలో జరుగుతాయి ఎప్పటికప్పుడు నుండియో వేలాది యాత్రికులు వచ్చిపోతుంటారు ఆర్ టి సి సౌకర్యములు కూడా ఉన్నాయి. కాని ఫోన్ మాత్రం ఇంతవరకు లేకపోవడం ఎంతో విచారింపదగిన విషయం

తంతి, తపాలాశాఖ అధికారులు వెంటనే ఫోన్ సౌకర్యము చేయించగలరనీ, త్వరలో పని కూడా ప్రారంభింపగలరనీ కోరుతున్నాము.

పి. శంకర్,
టి. నర్సయ్య,
ఎస్. రాములు.
ధర్మపురి

* * *

జగిత్యాల బస్సుస్టాండ్ దుస్థితి

ఆర్యా,

కరీంనగర్ జిల్లా జగిత్యాల పాతబస్సు స్టాండ్‌లో ఎతుపల్లములుగా ఉన్నందున వర్షపు నీరు నిలుస్తున్నది అందులో జీగురుమట్టి పోయడము వలన బురద అవుతున్నది బస్సుస్టాండ్ ప్రాంతం చాలా ఇరుకుగా ఉన్నది. ప్రయాణీకులు వర్షములో తడిసిపోవలసివస్తున్నది. హోటల్‌లోని మురికినీరు రోడ్డుపైననే పోయడం జరుగుతున్నది

బస్సుస్టాండులో ఆర్.టి.సి. బస్సులు తిరుగుటకు ఇబ్బంది కలుగుతున్నది. బస్సులను రోడ్డుపైననే నిలుపుతున్నారు. ఒక్కొక్కసారి నిలబెట్టుటకు బోటులేక నిలుపకుండానే వెళ్ళిపోతున్నారు పాడుపడిన హోటల్స్ ఉండడమువలన బస్సులు తిరగడానికి బోటులేక రాంగ్‌సైడ్ పోతున్నాయి బస్టాండులో మూత్రశాలలు లేనందున ప్రజలకు ఇబ్బంది కలుగుతున్నది

పట్టణ మునిసిపాలిటీవారు తగిన చర్యలు తీసుకుని ప్రజలకు సౌకర్యం కలిగించగలరని కోరుతున్నారు.

శిరికొండ శంకర్,
జగిత్యాల.

* * *

ఆర్మూర్ గ్రంథాలయం వసతులకై విజ్ఞప్తి

ఆర్యా

నిజామాబాద్ జిల్లాలోని ఆర్మూర్‌లో ప్రస్తుతం నిర్వహించే గ్రంథాలయంలో సభ్యులకు ఉపయోగపడే గ్రంథాలు లభ్యంకావడంలేదు. సభ్యులు విరామముగా కూర్చుండి చదువు

రాజకీయ పరిష్కార సాధనకు పాకిస్తాన్ ప్రభుత్వంపై ఒత్తిడి

స్వీడన్, హాలెండ్, ఇటలీ తదితర దేశాలు అంగీకరించినట్లు కేంద్ర మంత్రి చౌధరి ప్రకటన

న్యూఢిల్లీ, జూన్ 17 (పి టి ఐ)

పాకిస్తాన్ ప్రభుత్వం తనకు తోచిన పరిష్కార మార్గాన్ని గురుత్వబింగాలీ ప్రజలపై రుద్దజాలదనీ, మిత్రరాజ్యాలతో కలసి ఒక మార్గాన్ని రూపొందించవలసి ఉంటుందనీ అదే విషయాన్ని యాహ్యా ఖానకు నచ్చజెప్పడం అవసరమని స్వీడన్, హాలెండ్, ఇటలీ, ఆస్ట్రేలియా, హంగరీదేశాలు అంగీకరించాయి

ఆదేశాల నాయకులతో చర్చలు జరిపి వచ్చిన కేంద్ర మంత్రి మొయినుల్‌హక్ చౌధరి పైవిధంగా తమ అభిప్రాయం ప్రకటించారు

బంగ్లాదేశ్ సమస్యపై మన ప్రభుత్వ వైఖరిని వివరించే నిమిత్తం విదేశాలకు వెళ్ళిన కాబినెట్ మంత్రులలో శ్రీ చౌధరే ముందు తిరిగి వచ్చారు

బంగ్లాదేశ్ సమస్యను రాజకీయంగా పరిష్కరించుకోవడానికి పాకిస్తాన్ పూనుకో వడం అవసరమనే విషయాన్ని ఆదేశాలు గుర్తించినట్లు ఆయన చెప్పారు.

బంగ్లాదేశ్ శరణార్థుల వల్ల భారత ప్రభుత్వంపై అమితమైన భారం పడుతున్న విషయాన్ని కూడా వారు గుర్తించినట్లు ఆయన చెప్పారు.

ఓటర్ల జాబితాల సవరణ సమావేశానికి ఒరిస్సా పార్టీల గైర్‌హాజర్

భువనేశ్వర్ జూన్ 17 (పిటిఐ)

త్వరలోనే ఉప ఎన్నికలు జరుగవలసి ఉన్న రాజనగర్, భద్రక్, రూర్‌కేలా విధాన సభ నియోజకవర్గాల ఓటర్ల జాబితాల సవరణకై ప్రధాన ఎన్నికల అధికారి ఏర్పాటు చేసిన సమావేశానికి ఏ రాజకీయ పార్టీ ప్రతినిధి కూడా హాజరుకాలేదు.

గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలన్నింటికీ వారంరోజుల ముందుగానే ఆహ్వానాలు పంపామనీ, ఎందుకు హాజరు కాలేదో తెలియడంలేదనీ సభాధ్యక్షుడు ఎన్నికల అధికారి శ్రీ జి ఎన్ దాస్ విలేకరులకు చెప్పారు.

సరిహద్దులో కట్టుదిటాలు

రక్షణ మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, జూన్ 17 (యు.ఎన్.ఐ.)

తూర్పు బెంగాల్ సరిహద్దుల్లోని రక్షణ దళాలు అక్రమ ప్రవేశంచేసే శత్రువులకు తగిన తిప్పికొట్ట గలిగినంత బలంగానే ఉన్నాయని రక్షణ మంత్రి శ్రీ జగజీవన్ రామ్ నిన్న రాజ్యసభలో చెప్పారు

మన సరిహద్దుల్లోకి అక్రమ ప్రవేశం జేసేవారి నెవరినైనా తరిమికొట్టవలసిందిగా మన రక్షణ దళాలకు ఉత్తర్వు లిచ్చామనీ అయితే అట్టి అవసరం ఇంతవరకూకలగ లేదనీ, సరిహద్దు రక్షణదళాలు ఈ విషయంలో పూర్తి జాగ్రత్తలు తీసుకుంటున్నాయనీ శ్రీ జగజీవన్‌రామ్ అన్నారు.

పశ్చిమ సరిహద్దుల రక్షణ విషయాలను గురించి కాకర్ బి. ఎన్ అంతానీ అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూతూర్పు పశ్చిమ సరిహద్దుల్లోని రక్షణదళాలకు ఈ విషయంలోఎప్పటికప్పుడు సంసిద్ధంగా ఉండేట్లు రక్షణ ఇస్తున్నామనీ అయితే తూర్పు బెంగాల్ సరిహద్దుల్లోని ప్రజలను భయపెట్టటం మాత్రమే పాకిస్తాన్ ఉద్దేశ్యంగా భావించవలసి వస్తోందనీ పాకిస్తాన్ శక్తి సామర్థ్యాలను గూర్చి మనకు పూర్తిగా తెలుసునని శ్రీ జగజీవన్‌రామ్ అన్నారు.

పాక్ సేనలను చిటగాంగ్ తీసుకొని రావటానికి అమెరికన్ ఓడలను ఉపయోగించారనీ, పాక్ సైనికులుతూర్పు బెంగాల్ సరిహద్దుల్లో తరచుగా కత్తిమీద సాములాడుతూండటంవల్ల ఆ సమీపాల ప్రజలు ఆందోళన చెందుతున్నారనీ శ్రీ కల్యాణ్ రాయ్ అన్నారు.

పశ్చిమ బెంగాల్‌లోని నాడియాజిల్లా సమీపంలోని సరిహద్దుల్లో పాక్ సేనలు కేంద్రీకృతమౌతున్నట్లు వెలువడినవార్త లను గూర్చి శ్రీ డి. ఎల్. సేన్ గుప్త ప్రశ్నించారు

ఇండియాకు పాకిస్తాన్‌కూ మధ్య యుద్ధం అనివార్యమైన పక్షంలో మన సేనలు తిప్పికొట్టటమేకాక తూర్పుబెంగాల్‌లో కూడా తొక్కుకొనిపోగలవని హామీ ఇవ్వగలరా అని శ్రీ ఆర్. టి. పార్థసారథి ప్రశ్నించారు.

పై ప్రశ్నలకు శ్రీ జగజీవన్‌రామ్ సమాధానమిస్తూ ఈ పరిస్థితులన్నింటినీ ప్రభుత్వం గమనిస్తూనే ఉన్నదనీ, పాకిస్తాన్ సేనలు ప్రస్తుతం బంగ్లాదేశ్ స్వాతంత్ర్యయోధులతో పోరాటంలోనే నిమగ్నమై ఉన్నాయనీ, స్వాతంత్ర్యయోధులు పాక్ సేనలను బాలాచికాకుపరచి వేస్తున్నారనీ, యీ పరిస్థితుల్లో తూర్పుబెంగాల్‌లోని సరిహద్దు పోలీసుపోస్టులపద్ద తాపలాకాయటానికి కూడా పాక్‌సైనికులు లభించటం లేదనీ అన్నారు.

రిజర్వేషన్ సౌకర్యాలు పెంచాలని ఆంధ్రా ఎమ్. పి.ల అభ్యర్థన

న్యూఢిల్లీ, జూన్ 17 (పి టి. ఐ)

విశాఖపట్నం, విజయవాడ, న్యూఢిల్లీ మధ్య రైలుమార్గంలో రిజర్వేషన్ సౌకర్యాలు పెంచడానికి అత్యవసర చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్‌కు చెందిన 46మంది పార్లమెంటు సభ్యులు నిన్న రైల్వే మంత్రి శ్రీ హనుమంతయ్యను కలుసుకుని విజ్ఞప్తి చేసారు.

ప్రయాణికుల సంఖ్య, రద్దీ అయ్యే సమయాల సంఖ్య కూడా పెరిగినందున ప్రస్తుతం ఉన్న ఏర్పాటు చాలడం లేదని ఒక మెమొరాండంలో పార్లమెంటుసభ్యులు పేర్కొన్నారు

అవసరమైన చర్యలు తీసుకోగలమని మంత్రి హామీ ఇచ్చినట్లు తెలుస్తున్నది.

తేయాకు తోటల జాతీయకరణ ప్రతిపాదన లేదు

లోక్‌సభలో మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, జూన్ 17 (యు ఎన్ ఐ.)

తేయాకు తోటలను జాతీయంచేసే ప్రతిపాదన ప్రస్తుతానికి లేదని విదేశీ వాణిజ్య వ్యవహారాల ఉపమంత్రి శ్రీ కె. సి. పాండే నిన్న లోక్‌సభలోచెప్పారు

పంజాబ్ విధానసభరద్దు గవర్నర్ సూచించిన సమయం గవర్నర్ అభిప్రాయం

న్యూఢిల్లీ, జూన్ 17 (యు ఎన్ ఐ)

పారి పాలనాయంత్రణను రాజకీయ లబ్ధి సాధనాలను ప్రోత్సహించటం తమకు ఇష్టంలేనందున పంజాబ్ విధాన సభను తాము రద్దుచేశామని పంజాబ్ గవర్నర్ డి సి పావతే పేర్కొన్నారు

రాష్ట్రపతి వి వి గిరికి పంపిన నివేదికలో మాజీ ముఖ్యమంత్రి ప్రకాశ్‌సింగ్ బాదల్ విధానసభను రద్దు చేయమని ఇచ్చిన సలహాను తాము ఆమోదించడం సమంజసమేనని పావతే అభిప్రాయపడినారు

హోంశాఖ సహాయమంత్రి కె సి పంత్ లోక్‌సభకు పంజాబ్ గవర్నర్ పావతే నివేదికను అందజేశారు పంజాబ్‌లోని అన్ని పరిస్థితులను 1967-68లో గిల్ మంత్రివర్గం అనుభవాలు, ప్రభుత్వవ్యవస్థపై ఆస్థిమిత రాజకీయ పరిస్థితులవల్ల పడిన ప్రభావం మొదలయిన అన్నిఅంశాలను దృష్టిలోకితీసుకొనే తాము పంజాబ్ విధానసభను రద్దుచేశామని అని నివేదికలో రాష్ట్రపతికి పావతే తెలియజేశారు

జూన్ 12న తేదీన బాదల్ తమను కలుసుకొని విధానసభను రద్దుచేయమని కోరారని 19వతేదీ ఉదయం కలుసుకొని నప్పుడుకూడా బాదల్ మళ్ళీ విధానసభ రద్దుకు అభ్యర్థించారని పావతే నివేదికలో సూచించారు

విధానసభను రద్దుచేసి రాష్ట్రపతికి పంపే నివేదికను సిద్ధం చేస్తుండగా గుర్నామ్‌సింగ్ పరలోక ఐదుగురు శాసన సభ్యులను వెంటతీసుకునివచ్చితాము అకాలీదళంనుండి విడిపోయామని మరొక పన్నెండుమందికూడా విడిపోనున్నారని తమకు తెలిపినట్లు పంజాబ్ గవర్నర్‌నివేదికలో కలదు.

ముఖ్యమంత్రి సలహాను తాము అంగీకరించి అంతా అయిపోయిన తర్వాత తాము చేయగలిగినదికూడా ఏమీలేకుండెనని పావతే అభిప్రాయపడినారు.

రాజనారాయణ బహిష్కరణ చెల్లదని ఫెర్నాండెజ్ ప్రకటన

వారణాసి, జూన్ 17 (యు ఎన్ ఐ)

పార్టీ ప్రాథమిక సభ్యత్వంనుండి శ్రీ రాజనారాయణను, ఉత్తర ప్రదేశ్ ఎస్ ఎస్ పి అధ్యక్షుడు శ్రీ ఉగ్ర సేన్ సస్పెండుచెయ్యడం నియమ విరుద్ధమని, సంయుక్త సోషలిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ జార్జిఫెర్నాండెజ్ వ్యాఖ్యానించారు

ఇటువంటి చర్యతీసుకునే అధికారం పార్టీ జాతీయకమిటీకి మాత్రమే ఉన్నదని అయన మొన్న ఇక్కడ ఒక విలేకరుల గోష్ఠిలో ప్రకటించారు

సంయుక్త సోషలిస్టుపార్టీలలోని కార్యకర్తలలో ఎత్తరిగి సంఖ్యాకులు విలీనీకరణను ఆకాంక్షిస్తున్నట్లు అయన ప్రకటించారు అయితే ఎస్ ఎస్ పి లోని కొద్ది మంది మాత్రమే దీనిని వ్యతిరేకిస్తున్నారని ఆయన అంగీకరించారు

విలీనీకరణ ప్రతిపాదనను శ్రీ రాజనారాయణ వ్యతిరేకించడంవల్ల పార్టీలో చీలికరాగల అవకాశమేదీ లేదని ఆయన స్పష్టం చేశారు

ఉభయపార్టీల సంప్రదింపులబృందాలు రూపొందించిన ముసాయిదా విలీనీకరణ బృందాన్ని జూన్ 18, 19 తేదీలలో ఢిల్లీలో జరుగనున్న ఎస్. ఎస్. పి జాతీయ కమిటి చివరిసారిగా ఆమోదించగలదని అంటూ అయన విలీనీకరణ విషయంగా స్వంత మినహాయింపులు నాకు ఉన్నాయని అయినా మెజారిటీ నిర్ణయానికి తిలపడగక తప్పదని అన్నారు

జూలై మహాసంఘాలకిలా ఉభయపార్టీలు తిరిగి ఏకంకాగలవని ఆయన ఆశాభావం ప్రకటించారు. పార్టీ పతాకం ఎన్నికల గుర్తు గురించి తర్వాత నిర్ణయించుకోవచ్చునని ఆయన అన్నారు

ధర్మతేజకు వైద్య నిపుణుల పరీక్ష

తిరిగి ఢిల్లీహైకోర్టు ఆదేశం

న్యూఢిల్లీ జూన్ 17 (యు.ఎన్ ఐ) (పి టి ఐ)

జయంతి పిక్టింగ్ కార్పొరేషన్ మాజీ అధ్యక్షుడు శ్రీ జయంతిధర్మతేజను అఖిల భారత వైద్యశాస్త్ర అధ్యయనసంస్థ సిబ్బందిచేత ఈనెల 14న తేదీలోగా పరీక్ష చేయించాలనే ఢిల్లీహైకోర్టు వైకేషన్ బెంచి న్యాయమూర్తి శ్రీ దలీప్‌కపూర్ నేడు తిరిగి ఉత్తరువుచేశారు

జూన్ 10న చేసిన ఇటువంటి ఉత్తరువుపై జైలు అధికారులు ఇంతవరకు ఏలాంటిచర్య తీసుకోనలేదు.

జూన్ 24 లోగా వైద్యపరీక్షలుజరిపి అయనను పరీక్షచేయించి కోర్టుకు నివేదించాలని న్యాయమూర్తి ప్రభుత్వాన్ని ఆదేశించారు

జామీను దరఖాస్తుపై వైద్యనిపుణుల పరీక్షనివేదికను పరిశీలించినమీదట తీర్పు చెప్పవచ్చునని కేసును జూన్ 28 కి వాయిదావేశారు

"సమతా దీపాలు" కావ్యావిష్కరణ

వేములవాడ, జూన్ 16

"కవి తాను దర్శించినది, అనుభూతి నొందినది చక్కగా ప్రదర్శించగలిగినపుడే వాస్తవమైన కవిత కాగలదని" ఈ నెల 12 న వేములవాడలో సమతా దీపాలు కావ్యాన్ని ఆవిష్కరిస్తూ శ్రీ కాళోజీ అన్నారు.

శ్రీ దొవ్వకల్ల చంద్రమౌళి రచించిన 'సమతా దీపాలు' కావ్యాన్ని వేములవాడ 'సాహితీ మిత్ర బృందం' ప్రచురించింది. ఈ కావ్యావిష్కరణ సభ యీ నెల 12వ తేదీన స్థానిక గోకుల్ టాకీస్‌లో జరిగింది

శ్రీ కాళోజీ మాట్లాడుతూ "కవి విమర్శకులను దృష్టియందుంచుకొని కావ్య రచన చేయరాదని, అందువల్ల వెలువడే కవితలో వాస్తవికత లోపిస్తుందని" అయన అన్నారు.

తొలుత శ్రీ పురాణం రామచంద్ర సాహితీ మిత్ర బృందం నివేదికను సభకు సమర్పించారు

సభకు అధ్యక్షత వహించిన శ్రీ సురమౌళి ప్రసంగిస్తూ "ఆయుధం హింసకు, విరికితనానికి చిహ్నమని, కవి తన కవిత ద్వారా సాయుధ పోరాటాన్ని ప్రోత్సహించడం ఆత్మహత్యా సదృశమని అందువల్ల జాతిలో హింస విరికితనం చెలరేగే అవకాశం వున్నదని" అన్నారు. "శ్రీశ్రీ మొదలుకొని నేటి నవ్యకవులందరూ తమ కావ్యాలకు పీఠికలను వ్రాయించుకున్నారని ఇది ఒక రకంగా విమర్శకుల నర్హివి ఇట్టను ముందుగానే పొందినట్లవుతుందని ఈ సాంప్రదాయాన్ని విడిచి ఏ ఉపోద్ఘాతాలు లేకుండా, సమతా దీపాలు ప్రచురించడం సాహసమూ అభినందనీయమని" శ్రీ సురమౌళి అన్నారు

విద్వాన్ శ్రీ మధుమృత్యుంజయ శర్మ తమ ప్రసంగంలో కావ్యంలోని కవితా విశేషాలను గురించి సోదాహరణంగా వివరించారు

శ్రీ కనవర్తి కవితా రూపాన్ని వివరిస్తూ 'సమతా దీపాలు' లోని నవ్యతను గూర్చి ప్రసంగించారు

శ్రీ చంద్రమౌళి యీ కావ్యాన్ని శ్రీ జి ఆర్. రత్నాకరరావుకు అంకితమిచ్చారు

కృతికర్త శ్రీ రత్నాకర్‌రావు మాట్లాడుతూ కావ్యం అందచందాలను, గుణగణాలను వివరించి తాను కావ్యాన్ని పొందగలగటం తనకెంతో ఆనందాన్ని కలిగినున్నదని అన్నారు.

తరువాత శ్రీ చంద్రమౌళి కవితాగానంతో ఆవిష్కరణ కార్యక్రమం ప్రారంభమైనది

శ్రీయుతులు కాళోజీ, వేదాంతం కాశీనాథం, డా. మాధవరావు, కనవర్తి, వడ్డెపల్లి కృష్ణ, వానికంటి సత్యయ్య, ఎస్. మూర్తి, ప్రసాద్ అక్కని వెంకటరాజం, కృష్ణహరి, వెంకటేశ్వరరావు, మామిడిపల్లి రాజన్న, మునిగోటి కృష్ణమూర్తి, సంపత్‌కుమార్ ప్రభృతులు స్వీయకవితలను వినిపించారు

శ్రీ పురాణం రామచంద్ర వందన సమర్పణ చేసారు.

తూర్పు బెంగాల్‌లో పాక్ సైనిక చర్యలను ఖండిస్తూ కామన్స్ సభలో తీర్మానం

లండన్, జూన్ 17 (రాయిటర్)

బంగ్లాదేశ్‌లో పరిస్థితి ప్రపంచ శాంతికి ముప్పుగానూ, సమీపస్థాయిలకు పాక్‌పాలకుల చర్యలు పూర్తిగా విరుద్ధమైనవిగానూ పరిగణించి, తక్షణం తోక్కంచేసుకోవలసినదిగా బ్రిటిష్ పార్లమెంట్‌లోని 120 మంది లేబర్‌పార్టీ సభ్యులు మొన్న ఒక తీర్మానం ప్రవేశపెట్టారు

గత డిసెంబర్‌నెలలో తూర్పుబెంగాల్ ప్రజలు ప్రకటించిన నిర్ణయాలను త్రోసిపుచ్చి పాక్ సైనిక నియంతలు తూర్పు బెంగాల్‌లో తమ పరిపాలనను పటిష్టం చేసుకోవడానికి కర్కశ, రాక్షసచర్యలకు పాల్పడ్డారని కామన్స్‌సభలో ప్రవేశపెట్టిన ఆ తీర్మానంలో ప్రకటించారు

మాజీ మంత్రి జాన్‌స్టోన్‌హాన్ యీ తీర్మానాన్ని ప్రవేశపెడుతూ, తూర్పు బెంగాల్‌లో పాక్ సైనికులు సాగిస్తున్న ఘాతకచర్యలను ఖండించడానికి ఇంతకన్నా తీవ్రమైన పదజాలం అవసరమని అన్నారు.

కార్మిక సమస్యలపై సమష్టి పోరాటాలకు ఫెర్నాండెజ్ సూచన

న్యూఢిల్లీ, జూన్ 17 (యు.ఎన్.ఐ)

కార్మిక సమస్యలపై సమష్టి పోరాటాలకుగాను ఒకసంఘటనను ఏర్పాటుచేసే విషయాన్ని పరిశీలించే నిమిత్తం కేంద్ర సంఘం నాయకులు సమావేశం కావాలని హింద్‌మజ్దూర్ పంచాయత్ నాయకుడు జార్జి ఫెర్నాండెజ్ సూచించారు.

శ్రామిక ప్రజల సంఘటిత పోరాటం తక్షణ కార్యక్రమంగా పరిణమించినదని పేర్కొంటూ ఎ.ఐ.టి.యు.సి. కార్యదర్శి సతీశ్‌కుమార్, సి.ఐ.టి.యు. నాయకుడు పి.రామమూర్తి, పి.ఎస్.పికెలెండిన కార్మిక నాయకుడు మహేశ్ దేశాయ్‌కి ఫెర్నాండెజ్ లేఖలు వ్రాసారు.

రసాయన పరిశ్రమలో నాణ్యత పెంపుదలపై కొచ్చిన్‌లో చర్చాగోష్ఠి

కొచ్చిన్, జూన్ 17

విదేశీవాణిజ్య మంత్రిత్వశాఖ తాలూకు ఎగుమతి వ్యవహారాల తనిఖీ సంఘం ఆధ్వర్యాన రసాయనాల తయారీపరిశ్రమలలో నాణ్యత పెంపుదల విషయమై అక్కడ ఒక గోష్ఠి కార్యక్రమానికి ఈ నెల 12నతేదీన తిరువాన్కూర్‌లోని ఎరువులు, రసాయనాల తయారీ సంస్థ అధ్యక్షుడు శ్రీ ఎం కె.కె నాయర్ ప్రారంభోత్సవం చేశారు

దేశం మొత్తం మీద వరుసగా జరుగుతున్న గోష్ఠి కార్యక్రమాలలో రెండవది 1971 మే నెలలో మొదటి గోష్ఠి కార్యక్రమాన్ని ఢిల్లీలో ఏర్పాటుచేశారు ముంబాయి, కలకత్తాలలో వరుసగా మూడు సమావేశాలు జరుగుతాయి ఒక్క రాజ్యసమితి నుండి ఇద్దరునిపుణుల బృందం ఈ సమావేశానికి హాజరయ్యారు

మాతృభూమి పత్రిక మేనేజ్‌మెంటులో కార్మిక భాగస్వామ్యం

కోజికోడ్, జూన్ 17 (యు. ఎన్. ఐ)

పత్రికా రంగంలో యాజమాన్యంలో కార్మికులకు భాగస్వామ్యం ఇవ్వడానికి పూనుకున్న మొట్టమొదటి పత్రిక మలయాళ దినపత్రిక "మాతృభూమి" కాలికట్ కొచ్చిన్‌లనుండి ఒకేసారి ప్రచురితమయ్యే ఈ దినపత్రిక నిర్వహణలో కార్మికుల ప్రతినిధులకు భాగస్వామ్యం ఇవ్వడానికి నిర్ణయించింది.

మొన్న యాజమాన్య వర్గానికీ కార్మికుల ప్రతినిధులకూ కుదిరిన ఒప్పందం ప్రకారం మేనేజింగ్ డైరెక్టరు అధ్యక్షతన ఒక మేనేజిమెంటు కౌన్సిల్ ను రూపొందించడానికి నిర్ణయించారు

దైనందిన నిర్వహణ విషయంలోనూ, కార్మికుల సమస్యల నిర్వహణలోనూ ఈ కౌన్సిలును మేనేజిమెంటు సంప్రదించనుంది. ఈ కౌన్సిలులో పత్రికలో వివిధ విభాగాలలో పనిచేసే కార్మిక సంఘాల ప్రతినిధులుంటారు

పెనుమంట్ర సమితిలో అభివృద్ధి పనులు

(ఆంధ్రభూమి విలేకరి)

ఏలూరు, జూన్ 17

పెనుమంట్ర పంచాయతీ సమితి సర్వసభ్య సమావేశం సమితి అధ్యక్షులు శ్రీ వంతెన భాస్కరరావు అధ్యక్షతన మొన్న జరిగింది.

ఈ సమావేశంలో జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ పి.జాన్‌సైమన్ రావు, జిల్లా పరిషత్ అధ్యక్షులు, అధికారులు శ్రీ సి.హెచ్ వెంకటేశ్వర్లు, ఎమ్మెల్యే శ్రీ టి.ఎస్ శేషయ్య పాల్గొన్నారు సమితి అభివృద్ధి కార్యక్రమాలను గూర్చి పలువురు సభ్యులు ప్రసంగించారు

కాందిశీకులు స్వదేశం వెళ్లడానికి అనుకూల పరిస్థితుల కిల్పన

సమితి తోడ్పడగలదని నజ్రుద్దీన్ అగాఖాన్ ప్రకటన

న్యూఢిల్లీ, జూన్ 17 (పి.టి.ఐ)

బంగ్లాదేశ్ కాందిశీకుల సమస్యనుమానవతాదృష్ట్యా పరిష్కరించడానికి తాము సాయపడుతుల ప్రయత్నించగలమని సమితి కాందిశీకుల వ్యవహారాలహైకమిషనర్ నజ్రుద్దీన్ అగాఖాన్ ఇక్కడ పత్రికా ప్రతినిధులకు తెలియచేశారు. నిన్న ఆయన పశ్చిమ బెంగాల్‌లో కాందిశీకుల శిబిరాలనుదర్శించి వారిసమస్యలను అవగాహనచేసుకున్నారు; నిన్న కేంద్రప్రభుత్వ కార్మిక పునరావాస శాఖల మంత్రి ఆర్. కె. ఖాదిల్కార్‌తో నలుబది నిముషాలసేపు సంప్రతించారు.

తూర్పు బెంగాల్ కాందిశీకులసమస్యను మీరు ఏ విధంగా పరిష్కరిస్తారూ అని పత్రికా విలేకరులు అడుగగా వారి సంక్షేమానికి తోడ్పడటం తమ కర్తవ్యమని అన్నారు భారత పునరావాసశాఖామంత్రితో తాము జరిపిన సంప్రతింపులు బాగాప్రయోజనకరంగా ఉన్నాయని నజ్రుద్దీన్ అగాఖాన్ తెలిపారు.

కాందిశీకుల సమస్యవల్ల భారత ప్రభుత్వం పడుతున్న ఆందోళనను తాము అవగాహన చేసుకున్నామని నిన్న తాము బెంగాల్‌ను పర్యటించినప్పుడు కూడా తూర్పుబెంగాల్‌నుండి కాందిశీకులు అధిక సంఖ్యలో వస్తుండడాన్ని యాదామని నజ్రుద్దీన్ అగాఖాన్ అన్నారు కాందిశీకుల శిబిరాలను దర్శించిన తర్వాత ఏర్పడిన తమ అభిప్రాయాలనుగురించి పత్రికా విలేకరులతో చర్చించడానికి ఆయన నిరాకరించారు.

జెనీవాకు వెళ్ళిపోయేలోగా సమితికాందిశీక వ్యవహారాల హైకమిషనర్ శ్రీమతి ఇందిరాగాంధీతో చర్చలు జరుపుతారు.

తూర్పు బెంగాల్‌కుకాందిశీకులువెళ్ళిపోవడానికి అనుకూలమైనపరిస్థితులను సృష్టించవలసిన ఆవశ్యకత కలదని ఆయన అంగీకరించారు. కాందిశీకులు తిరిగి స్వదేశం వెళ్ళిపోవడానికై తోడ్పడే సమితి పథకాలో తమసంస్థ ఒక శాఖను ఏర్పాటు చేసినా అదికొన్నిపరిధులలోమాత్రమే పని చేయగలదని తూర్పు బెంగాల్‌లో సైనిక పాలన ఉన్నంతవరకు కాందిశీకులు స్వదేశానికి వెళ్ళేలా ఒప్పించ గలగడం కష్టమని నజ్రుద్దీన్ అగాఖాన్ అభిప్రాయపడినారు. ఈ సమస్యకు రాజకీయ పరిష్కారం అవసరమని తాను కూడా భావిస్తున్నట్టు భారత పునరావాసశాఖా మంత్రితో అయన తెలిపారని తెలుస్తున్నది.

బంగ్లా కాందిశీకులకు వివిధ దేశాల నుండి సహాయం అందగలదని నజ్రుద్దీన్ అగాఖాన్ పత్రికా ప్రతినిధులకు తెలిపారు.

కలకత్తా, ఢిల్లీల మధ్య కొత్త టెంకు టెలిఫోన్

న్యూఢిల్లీ, జూన్ 17

కలకత్తా, ఢిల్లీనగరాల మధ్య ఆలస్యం లేకుండా వెంటనే పనిచేసే టెంకు టెలిఫోనుపద్ధతిని ప్రవేశపెట్టారు తంతి ఉపకరణాలు కల్పించిన ఈ కొత్త సౌకర్యాన్ని తొలిసారిగా ఉపయోగిస్తూ పశ్చిమ బెంగాల్ గవర్నరు శ్రీ ఎస్ ఎస్ ధావన్ ఢిల్లీలోని కమ్యూనికేషనశాఖ మంత్రి శ్రీ పెద్ద ఎస్ బహుగుణతో సంభాషణ జరిపారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూదేశంలో ఒకచోటనుండి మరొక చోటకు టెలిఫోనులో ఆలస్యంలేకుండా మాటాడే నడుపాయాన్ని తంతి, తపాలాశాఖ కల్పించాలని ఉద్దేశించినదనీ, కాని ఆ ఏర్పాట్లకు పరికరాలు, సాధన సామగ్రులు తయారీకి దేశవ్యాప్తంగా టెంకు టెలిఫోను లైను వెయ్యడానికి బాలాన్యాపది కరుతుంది కాబట్టి, ప్రస్తుతానికి ఎదుపాయాలున్న కొన్ని పరిశాల మధ్య మాత్రమే ఈ సౌకర్యాన్ని కల్పిస్తున్నారని శ్రీ బహుగుణ తెలియచేశారు



సగం ధరకు రెండింతల కాంతి పొందండి ఫిలిప్స్ స్ట్రిప్‌లైటును ఏర్పాటు చేసుకుని చూడండి.

ఫిలిప్స్ స్ట్రిప్‌లైటు అమర్చుకునేందుకు తయారుగా దొరుకుతుంది—లాంపు, లాంపు హోల్డరు, స్టార్టర్, స్టార్టర్ హోల్డరు మరియు బాలస్ట్‌తో సహా. అది తనెక్కరుతో ఇదివరకే వైరు చెయ్యబడి వుంటుంది. మీరు చెయ్యవలసిన దల్లా స్ట్రిప్ యొక్క రెండు కొనలను స్క్రూతో గోడకు బిగించటం శేష విద్యుత్తంగులను సీలింగు నుంచి త్రేతాడేయటం. మెయిన్సును కనెక్టరుకు కలపండి. ఇప్పుడు లాంపు వెలిగించబడానికి సిద్ధంగా వుంది.

ఫిలిప్స్ స్ట్రిప్‌లైటులో ఫిలిప్స్ TL 40 వాట్ ఫ్లోరసెంట్ లాంపు అమర్చబడి ఉంటుంది. ఈ లాంపు రెండు 100 వాట్ బల్బుల కంటె ఎక్కువ కాంతిని ఇస్తుంది. అయినప్పటికి అది ఒక్క 40 వాట్ బల్బు తీసుకునే విద్యుచ్ఛక్తిని మాత్రమే తీసుకుంటుంది. అందుచేత విద్యుచ్ఛక్తిపై అయ్యే ఖర్చులోనే మీరు ఎంతో పొదుపు చెయ్యగల్గుతారు.

ఫిలిప్స్ స్ట్రిప్‌లైటు యొక్క ప్రతి భాగము అది ఎక్కువ రోజులు పనిచెయ్యటానికి మీరు పెట్టిన ఖర్చుకు ఎక్కువ చెలుతుడు నివ్వటానికి సహాయపడుతుంది. ఉదాహరణకు బాలస్ట్, లాంపు నుండి పూర్తి వాడేతీసుకుని మీకు అత్యధికమైన చెలుతుడు లభించే విధంగా రూపొందించ బడింది. లాంపు హోల్డర్లు మరియు స్టార్టర్ హోల్డర్లు పరిపూర్ణమైన కాంటాక్టు నివ్వగలవు అందుచేత మీ బ్యూబు ప్రతిసారీ ఇల్చుంది లేకుండా వెలుగుతుంది. బ్యూబును త్రిప్పటం గాని తడిలించటం గాని అవసరం లేదు.

ముందు ఆలోచన చెయ్యండి. ఫిలిప్స్ స్ట్రిప్‌లైటుపై పెట్టుబడి పెట్టండి. అంతకంటె మంచిది లేదు.

ఫిలిప్స్

ఇంకా మంచి లాంపు అవసరమైతే, దానిని ఫిలిప్స్ తయారుచేస్తుంది.

ఫిలిప్స్ ఇండియా లిమిటెడ్

దేశంలో చక్కెరఉత్పత్తి 38 లక్షల టన్నులు

న్యూఢిల్లీ, జూన్ 17 (యుఎన్ఐ)
1970-71 సంవత్సరంలో దేశంలో 38 లక్షల టన్నుల చక్కెర ఉత్పత్తి కాబడినదని అంచనా వేశారని నేడు లోక్ సభలో వ్యవసాయశాఖ సహాయమంత్రి శ్రీ షేరసింగ్ చెప్పారు.

కనబడుటలేదు

వెంకటిశెట్టి S/o వెంకటయ్య 10వ తరగతి విద్యార్థి మహబూబ్‌నగర్ మాడల్ హైస్కూల్‌లో చదివాడు. వయస్సు 16 సం॥. పొడగరి, నలుపురంగు కొంగరు కంతము కలదు. తేదీ 7-6-71 నుండి నందిపేట గ్రామము జి. వనపరి మండి వెళ్ళినారు. ఈ బాలుని ఆచూకి తెగువ అడ్రసుకు తెలిపిన వారికి తగిన బహుమతి ఇవ్వబడును. నీవు పోయినప్పటినుంచి మీ అమ్మ, నాన్న చాల బెంగ పెట్టుకొన్నారు. కనుక నీవు త్వరగా ఇంటికి రావలసినది.

కె. కృష్ణయ్య, కాంతయ్య
కిరాణ మర్చెంట్స్, పాత బజార్
మహబూబ్‌నగర్.
ఫోన్ నెం 418.

(R-4921)

ఆఖరుసారిగా వేలం

గగన్‌పహాడ్‌లో చదునుచేసిన 12 ప్లాట్లు ఆదివారం 20-6-71న ఉదయం 11 గంటలకు ఆఖరుసారిగా వేలంవేసి వెంటనేస్వాధీనం చేయబడును. ఈ ప్లాట్లు రోడ్డుప్రక్కన వున్నవి మొత్తం వైశాల్యం ఒక ఎకరం ప్లాటు వైశాల్యం 400 చ.గ.

సిండికేట్ కార్పొరేషన్
(రిజిస్టర్డ్)
బియాకీతుల్లాలేన్, మోజంజాహీమార్కెట్
హైదరాబాద్

(K&S)

స్కాలరు షిప్పులు

నికింద్రాబాదు నగరంలో మాధ్యమిక, ఉన్నత పాఠశాలలలో చదువు బీద ఆర్యవైశ్య బాలబాలికలకిచ్చు స్కాలర్ షిప్పుపారములు నికింద్రాబాదులో దండు బాటి బస్టు కార్యాలయములో 21-6-1971 నుండి 26-6-1971వరకు పొందిపూర్తి చేసిన పారములు అదే కార్యాలయములో 28-6-1971 తేదీలోగా ఇవ్వవలయును.

ఇంటర్వ్యూలు 4-7-1971 ఆదివారం ఉదయం 10-00 గంటలకు హైదరాబాదు వైశ్యహాస్టలు కార్యాలయములో జరిపి మంజూరైన స్కాలరుషిప్పులు వెంటనే ఇవ్వబడును

ద డుదారిటబుల్ ట్రస్టు
నికింద్రాబాదు,
16-6-1971.

(NSA)

స్కాలరు షిప్పులు

హైదరాబాదు నగరములో మాధ్యమిక ఉన్నత పాఠశాలలలో చదువు బీద ఆర్యవైశ్య బాలబాలికల కిచ్చు స్కాలరు షిప్పు పారములు హైదరాబాదు వైశ్య హాస్టలు ట్రస్టుబోర్డు కార్యాలయములో 21-6-71 సోమవారంనుండి 26-6-71 శనివారం వరకు పొంది పూర్తిచేసిన పారములు అదే కార్యాలయములో 28-6-71 శనివారంలోగా యివ్వవలయును.

ఇంటర్వ్యూలు 4-7-71 ఆదివారము మధ్యాహ్నము 2-00 గంటలకు హైదరాబాదు వైశ్యహాస్టలు కార్యాలయములో జరిపి మంజూరైన స్కాలరుషిప్పు వెంటనే ఇవ్వబడును.

కార్యదర్శి
హైదరాబాద్ వైశ్యహాస్టలు
16-6-71 ట్రస్టుబోర్డు

(NSA)

వేలం ప్రకటన

శ్రీరామగుర్ అండ్ బందసారి ఇండస్ట్రియల్ కోఆపరేటివ్ సొసైటి దేవికలాన్ గ్రామం కామారెడ్డి తా॥ వారికి చెందిన ఈ క్రింద తెల్పిన ఆస్తులు 30-6-1971తేదీన ఉదయం 11 గంటల నుండి దేవికలాన్ గ్రామములో బహిరంగ వేలము ద్వారా అమ్మబడును. పూర్తి వివరములు, షరతులకు లిక్విడేటరు గారిని సంప్రతించ వలెను.

ఆస్తులు

1. "గోదుంక" డీసెల్ ఆయిల్ ఇంజను 31 హెచ్. పి,
2. సెంట్రిఫ్యూగల్ మిషన్, గట్టర్ సెపరములు.
3. సెటిలింగ్ టకాయిలు, సర్వర్ టాంకులు. జ్యూస్ టకాయివగైరా.
4. ఈ గ్రామంలో యున్న సర్వే నెం॥ 13లోని ఒక ఎకరము మెరకభూమి అంటుగల రెండు వర్కు షెడ్‌లు

[సం] కోఆపరేటివ్ సబ్‌రిజిష్ట్రారు
(లిక్విడేటర్)
అధ్యక్షులు డైరెక్టర్ పరిశ్రమల శాఖ ఇండస్ట్రీస్ నిజామాబాదు

బంగ్లా శరణార్థులకు సహాయానికై మరోసారి ఉథాంట్ విజ్ఞప్తి

ఐక్యరాజ్యసమితి న్యూయార్క్,
జూన్ 17 (రాయిటర్)

తూర్పుబెంగాల్ శరణార్థుల సమస్య దగ్గరలో ఎన్నడూ ఎరుగనంత తీవ్రమైనదిగా ఉన్నదని ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి జనరల్ ఉథాంట్ అన్నారు.

బంగ్లాదేశ్ శరణార్థుల సహాయ కార్యక్రమాలపట్ల పూర్తిశ్రద్ధ తీసుకొనే నిమిత్తం ఉథాంట్ వచ్చేవారంలో నిర్ణయమై ఉన్న ఆఫ్రికా ప్రయాణాన్ని రద్దుచేసుకున్నారు

అందరికీ ఒక సవాలుగా పరిణమించిన ఈ బంగ్లాదేశ్ శరణార్థుల సమస్యా పరిష్కారానికై ప్రపంచ దేశాన్ని నగదు రూపంలో గాని ఇతర విధాలుగాని సహాయ పడాలని ఉథాంట్ విజ్ఞప్తి చేశారు

అత్యంత విషాదకరమూ, అత్యవసర పరిష్కార అవకాశమూ అయిన తూర్పు బెంగాల్ శరణార్థుల సమస్యపట్ల తాను వ్యక్తిగత శ్రద్ధ వహించగలిగేందుకై తాను ప్రస్తుతం ఎక్కడికీ వెళ్లకుండా న్యూయార్క్‌లోనే ఉండిపోవటం తన విధిగా భావిస్తున్నానని ఉథాంట్ అన్నారు. అయితే పూర్వనిర్ణయం ప్రకారం తమ సాంతంలోగా ఉథాంట్ రష్యా యూక్రేన్ మంగోలియా పోలండ్ స్విట్జర్లాండ్ దేశాల పర్యటన మాత్రం ముగించుకొనివచ్చేవీలులేకపోలేదని సమితి అధికార ప్రతినిధి ఒకరుతెల్పారు.

ఉథాంట్ ఈనెల 24న మాస్కోదేశ పర్యటనఅవ్వడంగానితిరుగు ప్రయాణంలో మాస్కో మీదుగా వార్సా వెళ్ళేబదులుగాని రష్యాప్రధాని అలెక్సీ కోసిగిన కలవనుకుంటారు.

తరితలో ఎన్నతూలేనంతటి శరణార్థులసమస్య పరిష్కారానికి దోహదంచేయడానికై ఐక్యరాజ్యసమితి సేవలను, సమితి ప్రాతినిధ్యవర్గాల సేవలూ వినియోగించాలని, తన వలుకుబడి ఉపయోగించి ఈ సమస్యపరిష్కారంమయ్యేటట్లు మాడాలనీ అనేక దేశాల ప్రభుత్వాలు తనను కోరాయని ఉథాంట్ చెప్పారు.

రోజర్సుతో స్వరణ్ సింగ్ చర్చలు

మనవిదేశాంగశాఖామంత్రిస్వరణ్‌సింగ్ మొన్నటిరోజున ఉథాంట్‌తో బంగ్లాదేశ్ శరణార్థుల సమస్యపై చర్చలు జరిపి న్యూయార్క్ నుండిఅలబామాదేరి వాషింగ్టన్ చేరుకొని అమెరికా విదేశాంగశాఖ కార్యదర్శి విలియం రోజర్స్‌ను కలుసుకొని శరణార్థుల వల్ల మన దేశం ఎదుర్కొనవలసి వస్తున్న ఆర్థిక రాజకీయ సమస్యలనుగూర్చి వివరంగా చర్చించారు.

మొన్న రాజ్యసభసమావేశంలో ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరా గాంధీ తూర్పు బెంగాల్ శరణార్థుల సమస్యపట్ల అంతర్జాతీయ దేశాలన్నింటికీ చేసిన హెచ్చరిక ఈ చర్చలకు బలాన్ని చేకూర్చింది కాని అమెరికా ప్రభుత్వం మాత్రం తూర్పు పాకిస్తాన్ పరిస్థితులు మెరుగు పడేట్లు ఏదోఒక రీతిలో పౌర ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకై యాహ్యాఖాన్‌ను వ్యక్తిగతంగానూ, బహిరంగంగానూ, ఒప్పించటానికి ప్రయత్నిస్తున్నటు మాత్రమే కనబడుతోంది.

అమెరికా స్వార్థం

అమెరికా బలవంతంనుండి చైనాతోపోత్తు కుదుర్చుకోవాలని ప్రయత్నిస్తూ ఉండటం వల్ల బంగ్లాదేశ్ శరణార్థుల సమస్య విషయంలో పాకిస్తాన్‌కు వ్యతిరేకంగా భారత ప్రభుత్వం తంపెడుతున్న చర్యలు అమెరికాకు విరికిమందు పోస్తున్నాయి. పాకిస్తాన్‌కు చైనా తోడ్పడుతుండటం వల్ల పాకిస్తాన్‌కు వ్యతిరేకంగా తీసుకొనే ఏ చర్యయైనా చైనాకు ఆగ్రహాన్ని కల్గించి తద్వారా అమెరికా చైనాల మధ్య ఏర్పడనున్న సామరస్యానికి భంగం కలిగిస్తాయేమోనని అమెరికా భయపడుతున్నది.

ఒకవేళ భారత ప్రభుత్వం పాకిస్తాన్‌పై యుద్ధం ప్రకటించిన పక్షంలో చైనా ముందుకు వచ్చి పాకిస్తాన్‌కు సహాయాన్ని అందిస్తుందని అమెరికా అందోళన చెందుతోంది ఇలా యుద్ధం జరిగే పక్షంలో రష్యా తప్పనిసరిగా భారత దేశానికి మద్దతు ఇవ్వటం పర్యవసానంగా మరింత చిక్కుసమస్య ఏర్పడుతుందనీ, అమెరికా చైనాతో సత్సంబంధాలకై చేస్తున్న ప్రయత్నాలు విఫలమౌతాయనీ అమెరికా భయపడుతోంది.

అందువల్లనే అమెరికా విదేశాంగశాఖ సహాయ కార్యదర్శి నిక్సోన్ గత ఆదివారంనాడు ఒక ప్రకటనచేస్తూ ఇండియా పాకిస్తాన్‌లు ఓర్పుతోనూ వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు. కాని భారతదేశం ఈ విషయంలో మరింత పట్టుదలతో వ్యవహరించటంవల్ల అమెరికా విదేశాంగశాఖ కార్యదర్శి రోజర్స్ ప్రతిపాదించిన సమావేశంలోఆవిష్కరిస్తే నిజేయలేకపోయారు

పాకిస్తాన్‌కు సహాయం నిలిపివేతకై బిల్లు

అమెరికన్ సెనేట్‌లో ఆసియా వ్యవహారాల ఉపసంఘం అధ్యక్షుడు కార్నిలియస్ గాలాగేర్ మొన్న ఒక సవరణ బిల్లును ప్రతిపాదిస్తూ పాక్ ప్రభుత్వం తూర్పు బెంగాల్ ప్రజలకు సహాయక చర్యలు దేవట్టేంతవరకూ అమెరికా పాకిస్తాన్‌కు ఇకమీదట సైనిక, ఆర్థిక సహాయాలు నిలిపివేయాలని కోరారు

బంగ్లాదేశ్‌లో సహాయక చర్యలు కొనసాగుతున్న సందర్భంలో పాక్ ప్రభుత్వంతన పూర్తి సహకారాన్ని అందజేస్తూ, పరిసరాల్లోని భారత సరిహద్దులకు శరణార్థులై వలసపోయిన బంగ్లాదేశ్ ప్రజలు సాధ్యమైనంత ఎక్కువగా తిరిగి తమ నివాసాలకు వచ్చేందుకు అవకాశాలు కల్పించి ఈ విషయాలను అంతర్జాతీయ పరిశీలకులం దృఢ పరచే వరకూ పాకిస్తాన్‌కు అమెరికా సహాయం అందజేయరాదని అయన ఆ బిల్లులో ప్రతిపాదించారు

ఇదే విధంగా అమెరికన్ సెనేట్‌లో కూడా పాకిస్తాన్‌కు అరికి సహాయాన్ని నిలిపివేయకపోయినప్పటికీ మిలిటరి సహాయాన్ని నిలిపివేయాలనే సెనేటర్ మాన్స్‌ఫీల్డ్ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు దీనిపై విదేశవ్యవహారాలశాఖ ఏ నిర్ణయంచెప్పనుందో వేచిచూడవలసియున్నది

రాజకీయ పరిష్కారం అనివార్య-

పాకిస్తాన్ తూర్పుబెంగాల్ విషయంలో వాస్తవమైన రాజకీయ పరిష్కారం కుదుర్చుకున్నట్లు దాఖలా కనబడేవరకు ప్రపంచ దేశాలేగాక పాకిస్తాన్‌కు కూడా ముందు ఎటువంటి సహాయము చేయకుండా నిలిపివేయాలని "న్యూయార్క్ టైమ్స్" పత్రికా కోరింది.

అభివృద్ధికై ఇచ్చేసహాయం విషయంలో రాజకీయమైన నిబంధనలు విరించటం సబబుకాకపోయినా పాకిస్తాన్‌కు చెందినంతవరకూ ఈ నిబంధన తప్పనిసరిగా ప్రపంచదేశాలు పాటించాలనీ, తన ప్రజలలో అధికసంఖ్యాకులపై యుద్ధంచేస్తున్న పాక్ ప్రభుత్వం పాకిస్తాన్ అభివృద్ధికై ప్రపంచదేశాలిచ్చిన సహాయాన్ని సక్రమంగా వినియోగిస్తుందా అనే ప్రశ్నకు సమాధానానికై సహాయమిచ్చే అన్ని దేశాలూ యోచించాలనీ ఆ పత్రిక తన సంపాదకీయంలో తెలియజేసింది

ప్రజాస్వామ్య విధానం ప్రకారం ఎన్నికైన నాయకులనూ ప్రజలమాకీరాతకత్వంతో అణచివేయ నిశ్చయించుకొని సరిహద్దులోని దేశాల శాంతి భద్రతలకు ముప్పుతలపెట్టే పాకిస్తాన్‌కు అమెరికా సహాయంచేయటంవల్లఇటు అమెరికాకుగాని అటు పాకిస్తాన్‌కుగాని ఏమీ ప్రయోజనం ఉండదని న్యూయార్క్ టైమ్స్ పత్రిక రాసింది.

కొద్ది రోజుల్లో పారిస్‌లో అమెరికా ఇతర సభ్యదేశాలు జరిపే సమావేశంలో పాకిస్తాన్ లనదేశంలోని ప్రజలతో రాజకీయ పరిష్కారం కుదుర్చుకున్నట్లు దాఖలా కనిపించేవరకూ ఇకముందు ఎట్టి సహాయమూ అందకుండా ఆపుచేయ నిశ్చయించుకున్న పక్షంలో మాత్రమే ప్రాముఖ్యంగా అభివృద్ధికై వ్యయిస్తున్న భారత దేశంలో పరిస్థితులు మెరుగు పాగలుగుతాయని ఆప పత్రిక రాసింది.

ఇండియా పాకిస్తాన్ సరిహద్దుల్లో ఇరువైపులవారూ నిగ్రహంతో వ్యవహరించాలని విజ్ఞప్తి చేయటంవల్ల ఏమీఉపయోగం లేదనీ, తూర్పు బెంగాల్‌లో పాకిస్తాన్ సైనికులు సాగినున్న అణచివేత చర్యలు నిలిపి వేసేట్లుగా పాకిస్తాన్ ప్రభుత్వంపై అమెరికాఒత్తిడితేవటం ఒక్కటే ఈ సమస్యకు పరిష్కార మార్గమనీ ఆ పత్రిక రాసింది

భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ దేశ ప్రజలు ఎంత ఒత్తిడి చేస్తున్నప్పటికీ ఈ విషయంలో ఎంతో నిగ్రహంతో వ్యవహరిస్తున్నారనీ, ఇటీవల అమె పార్లమెంటులో ఎంతో ఉద్వేగంతో ఈ విషయంపై చేసిన ప్రసంగాన్ని బట్టి చూడగా ఆమె తన సహనాన్ని ఇక కోల్పోక తప్పని పరిస్థితి ఏర్పడినట్లు అర్థమౌతున్నదనీ న్యూయార్క్ టైమ్స్ పత్రిక తన సంపాదకీయంలో రాసింది.

శివపురాలోని అగర్తలా శిబిరానికి వేసిన డాక్టా. నౌఖాలి శరణార్థుల దృశ్యం.

వేములవాడకు క్రొత్త ఎక్స్‌ప్రెస్ బస్సులకై విజ్ఞప్తి

(ఆంధ్రభూమి విలేకరి)
వేములవాడ, జూన్ 17

కరీంనగర్ జిల్లా వేములవాడ గ్రామంలోనికి ఆర్. టి. సి వారు ఎక్స్‌ప్రెస్ బస్సులను, ఇతర ముఖ్యమైన బస్సులను నడిపించవలసినదిగా గ్రామ పంచాయితీ సభ్యులు శ్రీ పత్తిపరందామోళి, గుమ్మి పుల్లయ్య ప్రభృతులు ఆర్. టి. సి అధికారులకు విజ్ఞప్తిచేసారు

ఇంతవరకు ఊరికి దూరంగా తిప్పాపురం ఒడ్డున బస్సులు ఆగుతూఉండేవనీ అందువలన స్థానికులకు, యాత్రికులకు అంతదూరంనుండి గ్రామంలోనికి నడిచి రావడం ఇబ్బందిగా ఉందనీ, గ్రామంలోనికి బస్సులురాకుండా ఆపరోధంగా ఉన్న బాగుపై దాదాపు తొమ్మిది లక్షల రూపాయల వ్యయంతో వంతెన నిర్మించబడిందనీ, కొంత కాలం క్రితం ఆర్. టి. సి వారు గ్రామంలోనికి శ్రీ రాజరాజేశ్వర దేవాలయం, స్టేట్ బ్యాంక్ సమీపంవరకు బస్సులను నడిపేవారనీ, తిరిగి మానివేసారనీ వారు తమ ప్రకటనలో పేర్కొన్నారు.

జగిత్యాల, నిజామాబాద్, ధర్మపురి వరంగల్లు వెళ్ళే ముఖ్యమైన బస్సులను, హైదరాబాద్ వెళ్ళే ముఖ్యమైన ఎక్స్‌ప్రెస్ బస్సులనుకూడా గ్రామంలోనికి నడుపవలసినదిగా వారుకోరారు.

ఏలూరులో కంటి వ్యాధి వ్యాప్తి

(ఆంధ్రభూమి విలేకరి)
ఏలూరు, జూన్ 17

ఏలూరు పట్టణంలో కండ్ల కలకలపలే కనివియ ఒకరకం అంటువ్యాధివ్యాపించి చాలామంది ప్రజలు బాధపడుచున్నారు ఈ వ్యాధిఉన్నవారు కండ్లుబాచి, ఇసుక కూరినట్లు బాధపడుచూ, వెలుగుచూడలేక పోతున్నారు.

ఈ వ్యాధిసోకిన రోగులకు నాటు వైద్యము చేసినకతో కంటిచూపుపోయే ప్రమాదము ఏర్పడుతుందని కంటి వైద్యులు హెచ్చరిస్తున్నారు.

ఈ వ్యాధి వ్యాపించిన రోగులకు ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రత్యేక వైద్య సౌకర్యం లభిస్తున్నది.

వరదబాధితులకోసం నిర్మిస్తున్న కాలనీలు

(ఆంధ్రభూమి విలేకరి)
భద్రాచలం, జూన్ 17

మధిరితాలూకాలో పర్యటించి ఖమ్మం జిల్లా కలెక్టరు శ్రీ ఆర్. పార్థసారథి బల్లిపాడు, బ్రాహ్మణపల్లి, నిరిపురం, బుచ్చిరెడ్డి పాలెం, మునగాల-కిష్టారం, గ్రామాలలో హరిజన, గిరిజన తదితర వెనుకబడిన జాతులకు చెందిన వరదబాధితులకు పునరావాసం కల్పించేందుకు నిర్మింపబడుతూయున్న కాలనీలను తనిఖీ చేసారు. ఈ కాలనీలలో 810 పెంకిటిండ్లు నిర్మింపబడి సుమారు 1650 కుటుంబాలకు పునరావాసం కల్పించబడుతుంది. యీ కాలనీల నిర్మాణం ఒక నెల రోజులలో పూర్తిచేయవలసిందిగా కోరారు. అచ్చట నివసించే వారికి వరిసర ప్రాంతాలలోనే వ్యవసాయ నిమిత్తం భూములుమంజూరు చేయబడునని చిన్న చిన్న గృహ పరిశ్రమలు కూడా, కుటుంబ పోషణార్థం కల్పించబడుననీ, కలెక్టర్ హామీ ఇచ్చారు:

ఈ కాలనీలు మదిరి గ్రామాలుగా ఉండాలని, వాటికి కావలసిన అవసరాలు కల్పించబడుతుని వ్యక్తం చేసారు. చిన్న చిన్న కూరగాయల తోటలు, కొబ్బరి మొక్కలు. ఎరువుల గోతులను ఏర్పాటు చేయవలసిందిగా సలహా నిచ్చారు.

వరద బాధితులకు ప్రస్తుతం ప్రభుత్వం అందజేస్తూయున్న ఆర్థిక సహాయం కొద్ది పాటిదని భావిస్తూ, వరద బాధితుల సహాయార్థంబడుగుతున్నవసులు త్వరలోపూర్తి చేసేందుకు పథకం అమలులో యున్నట్లు కలెక్టర్ తెలియజేసారు

కేరళతీరం సముద్రపు కోతపట్ల లోక్ సభ సభ్యుల ఆందోళన

న్యూఢిల్లీ, జూన్ 17 (యు ఎన్ ఐ)

కేరళ రాష్ట్రం తీర ప్రాంతాలు సముద్రపు కోతకు గురి అవుతున్న విషయం పట్ల కేరళ రాష్ట్రానికి చెందిన లోక్‌సభ సభ్యులు తీవ్రఆందోళనను వ్యక్తంచేశారు. ఈ సమస్యను జాతీయ సమస్యగా భావించి రాష్ట్ర భూభాగాన్ని సముద్రం హరించకుండా కట్టుదిట్టాలు చెయ్యాలని వారు అభ్యర్థించారు.

ఈ విషయంపై నిన్న ప్రతిపాదించిన ఒక సావధాన తీర్మానంపై చర్చ సందర్భంగా, ఈ సమస్యను తక్షణం అరికట్టాలని, రాష్ట్ర ప్రభుత్వానికి అధిక మొత్తాలను ఇవ్వడం ద్వారా ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వానికి సంపూర్ణంగా సహకరించాలని కోరారు.

సముద్రపు కోతవల్ల ఉత్పన్నమయ్యే తీవ్ర తీరప్రాంతాలలో నివసించేప్రజలు ఎదుర్కొనవలసివచ్చే ఇబ్బందులు, కష్టనష్టాలన్నీ కేంద్రప్రభుత్వానికి తెలుసుననీ, అయితే ప్రధాన సమస్య నిధుందేనని విద్యుచ్ఛక్తి నీటి పారుదల శాఖా మంత్రి శ్రీ కె.ఎల్.రావు అన్నారు. ఈసమస్యను ప్రణాళికాసంఘం ముందుపెట్టి, ఏమి చేయడానికి వీలుంటుందో పరిశీలించగలమని ఆయన సభవారికి హామీ ఇచ్చారు

కేరళ రాష్ట్రానికున్న మొత్తం 560 కిలో మీటర్ల తీరప్రాంతంలో 320 కిలో మీటరలో సముద్రపుకోత తీవ్రంగా ఉన్నదని, సాధారణంగా వర్షాకాలంలో ఈకోత జరుగుతుందని, సముద్రపునీరు 30 నుండి 40 మీటర్లదాకా భూమిమీదికి వచ్చిపోటా ఐదు నుండి పదిమీటర్ల భూమిని హరిస్తున్నదని డాక్టర్ రావు చెప్పారు

ఈ సంవత్సరం కేరళప్రభుత్వంఅందజేసిన సమాచారం ప్రకారం మార్చి మాసంలో అలెప్పి జిల్లాలోనివలియ జీకల్, అలెప్పి, పున్నాప్ర, పురక్కుడ్-గ్రామాలు కోతకుగురై దాదాపు 70 ఇళ్ళు మునిగిపోయినవి ఏప్రిల్ 17, 25 తేదీలమధ్య కన్నూర్ జిల్లాలోని మావిలకడపురంవద్ద కోతజరిగి కొన్నిఇళ్ళు కూలిపోయాయి ఈ ప్రాంతాలలో సముద్రానికి గోడకట్టే పని పూర్తయింది

1955 నుండి కేరళ ప్రభుత్వం సముద్రపు కోతనిరోధ పథకాలను అమలు చేస్తున్నది. గోడలు కట్టడం వంటివి ఈ పథకాలలో ఉన్నాయి. ఇంతవరకు 9-5 కోట్ల రూపాయలు ఖర్చుయినది రక్షణ అవసరమైన తీరప్రాంతంలో దాదాపు 25 శాతం తీరానికి ఈ పథకాలు విస్తరించాయి అయితే వీటిని కూడా జాగ్రత్తగా పరిశీలిస్తూ ఎప్పటికప్పుడు మరమ్మతులు చేస్తూ ఉండవలసివస్తుంది.

భారత ప్రభుత్వం నియమించిన బీచ్ ఎరోజన్ బోర్డువారు ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి సలహాలు ఇస్తూనే ఉన్నారని ఆయన అన్నారు.

ఖమ్మం వెనుకబడిన తరగతుల నూతన కార్యవర్గం ఎన్నిక

(ఆంధ్రభూమి విలేకరి)
కొత్తగూడెం, జూన్ 17

ఖమ్మం జిల్లా వెనుకబడిన తరగతుల సంఘ సమావేశం ఇటీవల ఖమ్మం పట్టణ వర్తకసంఘం హాలులో జరిగినది. జిల్లా శాఖ అధ్యక్షులు శ్రీ ఓ. సోమయ్య ముదిరాజు ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు

తెలంగాణా ప్రాంతంలో వెనుకబడిన తరగతులకు చెందిన చేత పనులవారికి, పారిశ్రామిక రంగంలో పనిచేయు కార్మికులకు, నిరుద్యోగులుగాయున్న విద్యార్థుల సంక్షేమార్థం రాష్ట్ర ప్రభుత్వం జారీచేసిన జి.ఓ.ను అమలు గావించుటకుగాను సమావేశం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినూ వెనుకబడిన తరగతులవారి సహకారాన్ని ఆర్థించినది ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజీల యందు ఉద్యోగావకాశాలకుగాను దరఖాస్తులు పెట్టుకున్న వారికి వెనుకబడిన తరగతుల జాబితా ప్రకారం అవకాశాలను కల్పించవలసిందిగా కోరుతూ సమావేశం తీర్మానించినది

కళాశాలలలో చదువుతున్న వెనుకబడిన కులాలకు చెందిన విద్యార్థులకు స్కాలర్‌షిప్పులను మంజూరు చేయవలసిందిగా కోరుతూ సమావేశం కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినది గ్రామీణ ప్రాంతాలయందలి చేనేత పారిశ్రామికులకు దోరీవారికి షెడ్డుల నిర్మాణానికిగాను ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వును వెంటనే అమలు చేయాలని సమావేశం ప్రభుత్వాన్ని కోరుతూ ఒక తీర్మానం గావించినది

తెలంగాణాలో కోట్లరూపాయలఖర్చుతో నిర్మిస్తున్న నాగార్జునసాగర్ ఎడమ కాలువ నిర్మాణంలో జాప్యం జరుగుతున్నదని రాష్ట్రప్రభుత్వం యిందుకుగాను ప్రత్యేక శ్రద్ధ గైకొని ఎడమ కాలువ పనిని త్వరితగతిని పూర్తి గావించాలని కోరుతూ సమావేశం తీర్మానంగైకొన్నది

అధ్యక్షులు: శ్రీ బి. సోమయ్య ముదిరాజు; గౌరవ ఉపాధ్యక్షులు: శ్రీ హెచ్. వి రామమూర్తి; ఉపాధ్యక్షులు: శ్రీ టి వెంకట నారాయణ మరియు శ్రీ యస్. కె నాగులు మీరా; ప్రధాన కార్యదర్శి: శ్రీ బి. మల్లేశం; కార్యదర్శులు: శ్రీ యం. నర్సయ్య, శ్రీ పి. వి. రాజు; ఆర్గనైజింగ్ కార్యదర్శులు: శ్రీ వి రామచంద్రం. శ్రీ వి వెంకటేశ్వర్లు. శ్రీ జి. రామకృష్ణారావు; కోశాధికారి: శ్రీ ఏ. వి నాగేశ్వరరావు

రిటయిర్డు తహశీల్దారు శ్రీ యల్ విశ్వనాథం ముఖ్య సలహాదారులుగా ఎన్నికయారు. కార్యవర్గ సభ్యులుగా పదహారు మంది ఎన్నిక కావడం జరిగింది.

కేంద్రం-రాష్ట్ర సంబంధాలపై పరిపాలనా సంస్కరణల సంఘం సిఫార్సుల పరిశీలన

రాజ్యసభలో మంత్రి కె. సి. పంత్ ప్రకటన

న్యూఢిల్లి, జూన్ 17
(పి.టి.ఐ. యు.ఎన్.ఐ.)

కేంద్రం-రాష్ట్రాల సంబంధాలపై పరిపాలనా సంస్కరణల సంఘం చేసిన సిఫార్సులను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని హోంవ్యవహారాల సహాయ మంత్రి శ్రీ కె. సి. పంత్ నేడు రాజ్యసభలో చెప్పారు.

శ్రీ చిత్తబాసు ప్రశ్నకు మంత్రి సమాధానం చెబుతూ, కేంద్ర-రాష్ట్రాల సంబంధాలగురించి రాజ్యాంగంలో పొందుపరచి ఉన్న నిబంధనల దృష్ట్యా ఏ పరిస్థితివైనా ఎదుర్కోవడం సాధ్యమేననీ లేదా ఏసమస్యవైనా పరిష్కరించుకోవచ్చునని పరిపాలనా సంస్కరణల సంఘం అభిప్రాయపడినదని తెలిపారు

అనుబంధ ప్రశ్నలువేసిన శ్రీ చిత్తబాసు, మరికొందరు సభ్యులు తమిళనాడు ప్రభుత్వం సెలకొల్పిన రాజమన్నార్ కమీషన్ సమర్పించిన నివేదికను ప్రస్తావించి, ఆ నివేదికను తప్పించడానికి కేంద్రప్రభుత్వం ప్రయత్నించినదా అని ప్రశ్నించారు ఆ నివేదిక ప్రతిని రాష్ట్రప్రభుత్వం పంపగలదని ఆశిస్తున్నట్లు మంత్రి జవాబు చెప్పారు.

కేంద్రం-రాష్ట్రాల సంబంధాల సమస్య పునః పరిశీలనకు కేంద్ర ప్రభుత్వం సమ్మతించడం లేదనడం సరికాదనీ ఈ సమస్యను పరిపాలనా సంస్కరణల సంఘం పరిశీలించడమే అందుకు నిదర్శనమని శ్రీ పంత్ అన్నారు

జాతీయ సమైక్యత, కేంద్ర రాష్ట్రాల మధ్య అధికారాల విభజనకు సంబంధించిన మౌలిక సూత్రాలు అనేవి అత్యంత ముఖ్యమైన విషయాలనీ తుదిగా పరిశీలించిన అనంతరమే ఆది విషయాలపై నిర్ణయాలు తీసుకోవలసి ఉంటుందని మంత్రి చెప్పారు.

అంతర్ రాష్ట్రసంబంధాలపై చర్చించడానికిగాను రాజకీయ పార్టీలతోను, ముఖ్యమంత్రులతోను సమావేశాన్ని కేంద్రప్రభుత్వం ఏర్పాటుచెయ్యాలన్న సూచనను శ్రీ పంత్ అంగీకరించలేదు కేంద్రం-రాష్ట్రాలమధ్య సర్వదా సంప్రతింపులు సాగుతుంటాయని ఆయన అన్నారు.

ధాన్యాల ధరలు తగ్గిస్తాం లోక్‌సభలో మిడే ప్రకటన

న్యూఢిల్లీ, జూన్ 17 (పి.టి.ఐ)

గత సంవత్సరం దగంకన్నా ఈ సారి కాయధాన్యాల ధరలు ఐదుశాతం తగ్గాయని పినిడిరాల ఖర్చులలో పెరుగుతాయని ఆందోళన చెందవలసిన అవసరం లేదని ఆహారశాఖ సహాయ వ్యవసాయశాఖ సహాయమంత్రి అన్నాసాహెబ్ షిండే హామీ ఇచ్చారు.

పెరిగిన కిస్వాయివేసిన బర్మా కిషిండే మధ్యప్రదేశ్, బీహార్‌లలోని రాష్ట్రాలలో మొక్కజొన్న ధరలు కొంత పెరిగినమాట వాస్తవమేనని ఆ ప్రాంతాలలో మొక్కజొన్న ధరలను నియంత్రించడానికి ప్రభుత్వం ఆహార ధాన్యాల వర్తకంపై మొక్కజొన్నలను ప్రకటించి విక్రయించగలదని తెలిపారు

దేశంలో జరిగిన ఆహారధాన్యాల నిల్వల కుంభకోణం మార్కెట్‌లో ప్రభుత్వ ఆహారధాన్యాల వాణిజ్య సంస్థదే పైచేయిగా ఉండటంవల్ల ఆహార ధాన్యాల వ్యాపారంలో ధరల పెంచడానికిగాక అవకాశాలు సముదాయకంగా తగ్గాయని పిండే అభిప్రాయపడినారు

మధ్యప్రదేశ్‌లో మొక్కజొన్న ధరలు పెరిగాయా ప్రభుత్వం వాని ధరలను అదుపు చెయడానికి ఏమితర్కు తీసుకున్నదని కిస్వాయి ప్రశ్నించారు వ్యాపారస్తులు పంటల కోతకాలంలో ఆహారధాన్యాలను కొని అధికధరలను ఆర్జించడానికి కృత్రిమ కొరతలను సృష్టించడం లేదా అని ఎరోక సభ్యుడు ప్రశ్నించారు

పిప్పర నాటక పోటీలు

(ఆంధ్రభూమి విలేకరి)
ఏలూరు, జూన్ 17

పిప్పర యువజన్ నాటక కళాపరిషత్ ఆరవ నాటికలు, ఏకపాత్రాభినయములు పోటీలు ఆగస్టు 15, 16, 17 తేదీలలో జరుగనున్నవి ఈ పోటీలలో ఆంధ్రప్రదేశ్‌లోగల చారిత్రిక నాటక సమాజములు, ప్రవాసాంధ్రుల కూడా పాల్గొనవచ్చును.

దరఖాస్తులు జూలై 15వ తేదీ వరకూ స్వీకరించబడునని, దరఖాస్తు పారములు, నియమ నిబంధనావళి, శ్రీ ఏం వి రామరాజు, కార్యదర్శి, యువజన నాటక కళా పరిషత్, పిప్పర, ప.గో. జిల్లావారి ద్వారా పొందవచ్చునని ఆ సంస్థ అధ్యక్షులు "కళోద్ధారక" శ్రీ తుమ్మలపల్లి సత్యనారాయణమూర్తి తెలియజేస్తున్నారు

మీరు కూడ విశ్వసించవలెను!

మీరు యివ్వనములో ఎలాంటి తప్పుడు మార్గముల నడచినలో లేక తప్పుడు పనులు చ

క్రీడాభూమి

నిజాం గోల్డ్ కప్ ఫుట్‌బాల్ :

సరిహద్దు భద్రతా దళం జట్టు ఫైనల్స్ చేరిక

హైదరాబాద్, జూన్ 17 (యు ఎన్ ఐ; పి టి ఐ)

నిజాం గోల్డ్‌కప్ ఫుట్‌బాల్ టోర్నమెంట్స్ సెమీఫైనల్స్‌లో నేడు సరిహద్దు భద్రతాదళం (ఇండియా) జట్టు డెంపో స్పోర్ట్స్‌క్లబ్ (గోవా)ను ఓడించి ఫైనల్స్ చేరుకుంది.

జలంధర్‌జట్టు డెంపోక్లబ్‌ను ఫస్ట్‌లెగ్ సెమీఫైనల్స్‌లో 2-1 గోలులతేడాతోను, రెండవలెగ్ సెమీఫైనల్స్‌లోకూడా 2-1 గోలులతేడాతోను ఓడించింది

భ దతాదళంజట్టు డెంపోక్లబ్‌పై అన్ని రంగాలలోను ఆధిక్యత వహించింది.

డెంపో జట్టు ఇంతకుముందు పోటీలలో ప్రదర్శించిన ప్రతిభను నేటి పోటీలో ప్రదర్శించలేకపోయింది

సూర్జిత్‌సింగ్, నందకిషోర్‌లు భద్రతా దళానికి గోలులు సాధించగా డెంపోజట్టుకు మాన్యువల్ ఒక గోలు సాధించాడు.

ఓ బైదుల్లా హాకీ పోటీల్లో శిఖ్ఖు రెజిమెంటల్ సెంటర్ ఆధిక్యత

భోపాల్, జూన్ 17 (పి టి ఐ, (యు ఎన్. ఐ)

ఓబైదుల్లాఖాన్ హాకీ టోర్నమెంట్ చాంపియన్‌షిప్‌ను శిఖ్ఖు రెజిమెంటల్ సెంటర్ గెలుచుకునే అవకాశం కన్పిస్తోంది.

నేడు జరిగిన ఫస్ట్‌లెగ్ ఫైనల్స్‌పోటీలో ఈ జట్టు సరిహద్దు భద్రతాదళంపై 2-0 గోలుల ఆధిక్యత సాధించింది

శిఖ్ఖు రెజిమెంటల్ సెంటర్ ఆట మొదటిభాగంలో ఒక గోలు రెండవ భాగంలో మరొకగోలు సాధించింది.

* * *

జాతీయ 'గిల్లిదండ' సమాఖ్య స్థాపన

పాటియాలా, జూన్ 17 (పి టి ఐ)

జాతీయ 'గిల్లి దండ' సమాఖ్య అనే నూతన సంస్థను నిన్న ఇక్కడ నెలకొల్పారు.

బెంగుళూరుకు చెందిన శ్రీ బి ఎమ్ రాజప్ప దాని అధ్యక్షుడిగా ఎన్నికయ్యాడు

దేశమంతటా గిల్లి-దండ ఆటను అభివృద్ధి పరచేందుకు ఈ సమాఖ్య యత్నిస్తుంది

రాష్ట్రాలలో యూనిట్లు నెలకొల్పి ఈ క్రీడను క్రమ బద్ధం చేసేందుకు నిబంధనలు రూపొందించాలని తీర్మానించారు.

* * *

వ్యాయామక్రీడల్లో శిక్షణపొందే ప్రభుత్వ ఉద్యోగులకు సెలవు

న్యూఢిల్లీ, జూన్ 17 (పి.టి.ఐ)

జాతీయ క్రీడా వ్యవహారాలమంత్రి, విద్యా మంత్రిత్వశాఖ గుర్తించిన జాతీయ క్రీడా సంస్థలు నిర్వహించే వ్యాయామ క్రీడల శిక్షణ తరగతులకు ఎంపిక చేసిన ప్రభుత్వోద్యోగులకు సంవత్సరానికి 30 రోజులు మించకుండా ప్రత్యేక క్యాజువల్ లీవు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది.

* * *

ఇంగ్లండ్ ఒక వికెట్టు కూడా నష్టపోకుండా 118 పరుగులు

లండన్, జూన్ 17 (రాయిటర్) (యు.ఎన్.ఐ)

పాకిస్తాన్ - ఇంగ్లాండ్ జట్ల మధ్య లార్డ్స్‌లో ప్రారంభమైన రెండవ క్రికెట్ టెస్ట్‌లో ఇంగ్లాండ్ ముందు బ్యాటింగ్ ప్రారంభించి తన మొదటి ఇన్నింగ్స్‌లో ఒక వికెట్‌కూడా నష్టపోకుండా 118 పరుగులు చేసింది.

బాయ్‌కాట్ 61 పరుగులతోను, లుక్ రెస్ట్ 46 పరుగులతోను బ్యాట్ చేస్తున్నారు.

వర్షంవల్ల ఆట మూడు గంటల 20 నిముషాల ఆలస్యంగా ప్రారంభమైంది.

బంగ్లాదేశ్ సమస్యపై భద్రతా మండలి సమావేశానికి విజ్ఞప్తి

ఉ థాంట్‌కు స్వతంత్రపార్టీ పార్లమెంటు సభ్యుల సందేశం

న్యూఢిల్లీ, జూన్ 17 (పి.టి.ఐ)

పాకిస్తాన్ సైన్యం తూర్పుబెంగాల్‌లో జరుపుతున్న తీవ్ర హత్యాకాండవల్ల ఏర్పడిన పరిస్థితిని చర్చించడానికై త్వరగా భద్రతామండలి సమావేశాన్ని ఏర్పాటు చేయాలని పార్లమెంటులోని స్వతంత్రపార్టీ సభ్యులు సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్‌కు నేడు తెలుగు ద్వారా సందేశాన్ని పంపారు.

తూర్పుబెంగాల్‌లో కొందరికుల ఘనరాజ్యాన్ని పర్యవేక్షించడానికి భద్రతా మండలి సమితి సైన్యాన్ని పంపే ఏర్పాటు చేయాలని పాకిస్తాన్ నిర్బంధం నుండి అవామీలీగ్ నాయకుడు షేక్ ముజిబుర్ రహమాన్‌ను విడుదల చేయించాలని తాను తమ సందేశంలో ఉథాంట్‌ను కోరారు



హైదరాబాద్ స్టేషన్‌లో పార్సెల్ వాన్‌లో ద్రాక్షపండ్లను నింపుతున్న దృశ్యం

విజయవాడ స్టేషన్‌లో వాగెన్లలో మామిడిపళ్ళ బుట్టలను నింపుతున్న దృశ్యం

దౌత్యసిబ్బందితరలింపుపై ఉథాంట్ మధ్యవర్తిత్వం పట్ల పాక్ సుముఖత

ఐక్యరాజ్యసమితి న్యూయార్క్, జూన్ 17 (రాయిటర్)

కలకత్తా ధాకాలోని పాకిస్తాన్ భారతల దౌత్య ప్రతినిధులను తమ తమ దేశాలకు తెప్పించే ఏర్పాట్లు చేయటానికై ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి జనరల్ ఉ థాంట్ తన వలుకుబడిని ఉపయోగించే విషయమై పాకిస్తాన్ తన సమ్మతిని తెలియజేసింది.

ధాకాలోని భారత దౌత్య ప్రతినిధి కార్యాలయ సభ్యులను పాక్ సైనికాధికారులు నిర్బంధంలో ఉంచారని ఆరోపిస్తూ ఈ విషయంలో ఉ థాంట్ తన వలుకుబడిని ఉపయోగించి వారిని ధాకానుండి ఇండియాకు రప్పించే ఏర్పాట్లు చేయాలని గతవారంలో భారత ప్రభుత్వం ఉ థాంట్‌ను కోరింది.

ఈ సందర్భంగా ఐక్యరాజ్యసమితిలోని పాకిస్తాన్ దౌత్య ప్రతినిధి ఆగా షాహి ఉ థాంట్‌కు ఒక లేఖ రాస్తూ ఈ విషయంలో ఉ థాంట్ వలుకుబడిని ఉపయోగించటానికి పాక్ ప్రభుత్వం సమ్మతించిందనీ, ఉ థాంట్ సూచించినట్లుగా కలకత్తాలోని పాక్ డిప్యూటి హైకమిషనర్ మహమ్మద్ బంగ్లాదేశ్ డిప్యూటి హైకమిషనర్‌గా ఏర్పడిన అధికారులను వేరొక దేశ ప్రతినిధుల సమక్షంలో ఇంటర్వ్యూ చేయవలసియుంటుందనీ అన్నారు

కలకత్తాలోని పాకిస్తాన్ డిప్యూటి హైకమిషన్ కార్యాలయ అధికారులు అధికసంఖ్యగల వారిని భారత ప్రభుత్వం నిర్బంధంలో ఉంచిందని పాకిస్తాన్ ప్రభుత్వం సమ్మతానికి తగినంతకారణం కనబడుతున్నదనీ, కలకత్తాలోని పాక్ డిప్యూటి హైకమిషన్ కార్యాలయ సభ్యులను పాకిస్తాన్‌కు పంపే పక్షంలో ధాకాలోని భారత డిప్యూటి హైకమిషన్ కార్యాలయ సభ్యులను భారతదేశానికి పంపటానికి తమకేమీ అభ్యంతరం లేదనీ అగాషాహీ ఉథాంట్‌కు రాసిన ఉత్తరంలో తెలియజేశారు

'తిమ్మారెడ్డి కుమారై వివాహానికి ప్రత్యేక సౌకర్యాలు కల్పించలేదు'

(1వ పేజీ తరువాయి)

దని ఆయన అన్నారు.

శ్రీ తిమ్మారెడ్డి బంధువులొకరు (మద్రాసుకు చెందినవారు) దేవస్థానం ఆవరణలో పెద్ద వందిరి వేసారని దేవస్థానం వర్గీకర్ నరవరా చేయడం జరిగిందనీ, దురదృష్టవశాత్తు ఆ వందిరి కాలిపోయిందనీ భర్నీకర్ కొంత తగులబడినదనీ, ఆ విధముగా కలిగిన నష్టాన్ని వారికి తెలువగా, మాసాంతంలోగా ఆ నష్టాన్ని భర్తీచేస్తామని వారు తెలిపారని శ్రీ రంగరాజు వివరించారు.

ఆ పెళ్ళివారికి కల్పించిన రవాణా సదుపాయాలకు వారిచ్చిన డబ్బులు వెనుకకు చేయడం జరిగినదని ఆయన అన్నారు.

తోలుబొమ్మల తరలింపు దేవస్థానం సిబ్బందిని ఉపయోగించుకొన్నారన్న ఆరోపణ నిజం కాదని ఆయన అన్నారు

వ్యాపారసరళి

ఉస్మాన్‌గంజ్ ధరలు

మెసర్స్ కె. జయప్రకాశ్‌రామ్ అండ్ కంపెనీ

17-6-71

తెల్లజొన్నలు	90-00	105-00
దడ్డి	80-00	90-00
పచ్చ	80-00	82-00
పసుపు	85-00	185-00
కందులు	120-00	125-00
ఎర్రకందులుబిన్నవి	110-00	116-00
పెసలు	115-00	120-00
మినుములు	160-00	170-00
శనగలు	80-00	90-00
ఉలవలు	82-00	88-00
నల్లమ	108-00	115-00
నజలు	58-00	60-00
తుదలు	58-00	59-00
మక్కజొన్నలు	60-00	62-00
మిర్చి	350-00	425-00
వింతవందు	85-00	150-00
ఎల్లిగడ్డ	75-00	110-00
ఉల్లిగడ్డ	16-00	20-00
గోధుమలు	100-00	105-00
కుసుమలు	108-00	110-00
నువ్వులు	236-00	800-00
ఇలాంటి పలుకులు		
పెదవి	215-00	220-00
అముదాలు	186-00	187-00
పెద్ద కంది పప్పు	166-00	168-00
చిన్న కందిపప్పు	150-00	168-00
మినప పప్పు	240-00	260-00
పెసర పప్పు	162-00	166-00
శనగ పప్పు	100-00	112-00
నిరిశనగ పప్పు	120-00	126-00
రవియాలు	280-00	340-00
ఇలాంటికాయ	130-00	135-00

శరణార్థుల కోసం టార్పాలిన్ పట్టాలు

న్యూఢిల్లీ, జూన్ 17

అమెరికన్ సి-130 విమానం ఒకటి మంగళవారం ఉదయం పాలం (ఢిల్లీ) విమానాశ్రయం నుంచి శరణార్థులకోసం టార్పాలిన్ పట్టాలు వేసుకొని కలకత్తా వెళ్ళింది.

ఈ టార్పాలిన్ పట్టాలు 5,000 మంది శరణార్థులకు వర్షాకాలంలో తలదాచుకొనటానికి తోడ్పడతాయి. ఒక్కొక్క టార్పాలిన్ 12 మందికి సరిపోయే గుడారం వేయటానికి సరిపోతుంది వీటిని అమెరికన్ రెడ్ క్రాస్ సంస్థ అందజేసింది కలకత్తా పరిసరాలలోని నాలుగు జిల్లాలలో ఉన్న శరణార్థులకోసం వీటిని ఉపయోగిస్తారు

ఈ సి-130 విమానం కలకత్తాలో దిగి దిగి అక్కడనుంచి గౌహతి వెళ్ళి శరణార్థులను వివిధ ప్రాంతాలకు చేరవేసే కార్యక్రమంలో పాల్గొంటుంది.

ఉద్యమ సమయంలో రోడ్డురవాణా సంస్థకు 3 కోట్లు నైగనష్టం

హైదరాబాద్, జూన్ 17

తెలంగాణా ఉద్యమ కాలంలో రోడ్డు రవాణా సంస్థకు మూడు నుండి నాలుగు కోట్ల రూపాయల వరకు నష్టం వాటిల్లినట్లు ఆర్ టి సి అధ్యక్షుడు శ్రీ కమాలుద్దీన్ అహ్మద్ గత 14వ తేదీన అదిలాబాద్ జిల్లా నిర్మల్ పట్టణంలో జరిగిన సన్మాన సభలో తెప్పారు.

పి సి సి అధ్యక్షుడు శ్రీ పి. నరసారెడ్డి అధ్యక్షత వహించారు. నిర్మల్ పంచాయతి సమితి నారాయణ్‌రెడ్డి ప్రభృతులు ప్రసంగించారు.

నేడు లక్ష్మీనగర్‌లో వేదాంత ప్రసంగం

సికింద్రాబాద్, జూన్ 17

లక్ష్మీనగర్‌లోని శ్రీ ఆంజనేయ దేవాలయఆవరణలో ఈనెల 18వతేదీ సాయంత్రం 6-30 గంటలకు శ్రీ ఎమ్ కోదేశ్వరన్ అధ్యక్షతన అరవిందానంద హరిజనుని వేదాంత ప్రసంగం జరుగుతుంది.

ఈ ఉపన్యాసకులు పుదుచ్చేరిలోనిఅరవిందాశ్రమమునకు సంబంధించినవారనీ, మహాత్మాగాంధీ అనుచరులనీ. ప్రస్తుతం తృప్తాపల్లి గుడివాడలోనిగీతామందిరంలో ఉంటున్నారనీ. వీరి ఉపన్యాసములలో అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలనీ, జాతనసభ్యుడు శ్రీ అరిగెరామస్వామితోగల ఆహ్వానసంఘం ప్రకటన ద్వారా విజ్ఞప్తి చేసింది

స్వతంత్రపార్టి సభ్యుల వినూత్న పద్ధతి

(1వ పేజీ తరువాయి)

గింపలేదు.

జననాయకం సభ్యుడు శ్రీ ఎస్. కె. షెజ్‌వాల్కర్, ఎస్. ఎస్ పి సభ్యుడు శ్రీ రాజనారాయణకూడా జోక్యం చేసుకొని శ్రీ మెహతాను ముందుగా పిలిచి ఉండాల్సిందని వాదించారు జాబితాలో ఉన్న వరుస ప్రకారం సభ్యులను పిలిచి ఉండాల్సిందని శ్రీ షెజ్‌వాల్కర్ అన్నారు. నలుగురైదుగురు అధికార కాంగ్రెసుసభ్యులులేచి ప్రశ్నలు వేసుంటే వారిని అడేవారేలేరని ఆయన వ్యాఖ్యానించారు.

అంతకుముందు ప్రధానవిషయం మీద ప్రశ్నలకు సమాధానం చెపుతూ పెట్రోలియం వాగిన సైడింగులకోసం మీటరు గేజి మార్గాలలో డీజెల్ ఇంజన్లను సరఫరా చెయ్యడం సాధ్యపడదని రైల్వేశాఖ డిప్యూటిమంత్రి శ్రీ మొహమ్మదషఫీఖురేషీ ప్రకటించారు

జూన్ 14న జరిగినఅగ్నిప్రమాదంలో పడకొండు టాంకు పెట్రోలియమ్ వాగిన తగులబడిపోయి విపరీతమైన నష్టంవాటిల్లినది.

అగ్నిప్రమాదంవల్ల రైల్వేశాఖకు కలిగిన నష్టం విలువ 700 రూపాయలదాకా ఉంటుందనీ, ఇండియన్ ఆయిల్ కార్పొరేషనుకు కలిగిన నష్టం విలువ 36,000 రూపాయలదాకా ఉంటుందనీ మంత్రి తెలియజేశారు

కొత్తగూడెం లయన్స్ క్లబ్ కార్యక్రమాలు

(ఆంధ్రభూమి విలేఖరి)

కొత్తగూడెం, జూన్, 17

కొత్తగూడెం పట్టణ లయన్సు క్లబ్బు కార్యక్రమాల అమలుకుగాను గత శనివారం పట్టణంలో లయన్సు క్లబ్బువారి ఆధ్వర్యమున స్థానిక కాలరీ ఎంప్లాయీస్ రిక్రియేషన్ క్లబ్బు ఆవరణలో దాన్సు;డ్రామా, మ్యూజిక్ ప్రదర్శనములు నిర్వహింపబడినవి వరంగల్లు కాకతీయ నాట్యసంఘం వారు "పరీక్ష" అను నాటకమును ప్రదర్శించారు.

ఆ కార్యక్రమాలకు హైదరాబాదు ఆర్టిస్టు కుమారి డి ఆర్. నరోజినీ లలిత సంగీత గాత్ర కచేరి గావించారు. ఆమె పాడిన కొన్ని హిందీ భక్తి గీతాలను కూడా గానం చేశారు ప్రక్క వాయిద్యాలుగా శ్రీయుతులు చిన వేదగిరిరావు; కె ఆల్బర్ట్ మరియు బహ్మానందం వ్యవహరించారు.

మేజర్ శ్రీ ఏ. నత్యనారాయణ కుమార్తె సినిమార కుమారి ఉమాభారతి నాట్యప్రదర్శనం గావించారు. ఆమె ప్రదర్శించిన రామశబ్దం ప్రేక్షకులమన్ననల పొందినవి భామా కలాపం కూచిపూడి నాట్యంకూడా ప్రదర్శించినారు.

ఈ ప్రదర్శనలు భద్రావలంలో శ్రీ గోపాలకృష్ణా కళామందిరంలో నిర్వహింపబడినవి.

ఈ కార్యక్రమములకు సింగరేణి కాలరీల మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ కె. ఐ విద్యాసాగర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు లయన్స్‌క్లబ్ ఉపాధ్యక్షులులయన్ పంచపకేవన్ అధ్యక్షత వహించారు కార్యదర్శి లయన్ ఏ యస్ దేవరాజన్ స్వాగతం చెబుతూ లయన్స్‌క్లబ్ నిర్వహిస్తున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు త్వరలోనే పట్టణంలో కొత్తగూడెం లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యమున ఉచిత నేత్ర చికిత్సా శిబిరం నెలకొల్పబడగలదని శ్రీ దేవరాజన్ ప్రకటించారు

ఉపాధ్యక్షులు లయన్ యం. కె. పి నుబ్బయ్య వందన సమర్పణ చేసారు

తల నొప్పా? అనాసిన్

నొప్పి నివారణకు మేలైనది. ఎందువలనంటే అది బలీయమైనది మరియు సురక్షితమైనది.

జలుబు మరియు ఫ్లూ వంటి తలనొప్పులకు, తలనొప్పి, నడుం నొప్పి కండరాల నొప్పులకు మరియు వంటి నొప్పికి బాగా పనిచేస్తుంది.

అనాసిన్ భారతదేశపు ఎక్కువ జనప్రియమైన నొప్పినివారిణి

Regd. User of TM: Geoffrey Manners & Co. Ltd.

వైద్య నిపుణుల రాక

చర్మ వ్యాధులు, ఆస్మా నరముల బలహీనత నిపుణులు

మా వదాన సిద్ధ వైద్యులు డాక్టర్ ఆర్. వి. రాజన్ గారు (ఆర్ ఎం పి అండ్ ఎస్ ఎం పి) క్రింది కేంద్రములకు పతినెల వస్తున్నారు అమర, తొర్లి తెల్లమబ్బ మేహవుల్పలు నడా మేహం ఆస్మా. దగ్గు. రొమ్ముకానం, నరముల బలహీనత. ధాతు బలహీనత, జీవిత సుఖం లేనివారు వెంటనే మా వైద్యులను సంప్రతించి మందులు పుచ్చుకొనండి

పర్యటన కార్యక్రమం

సంప్రదించేవేళ: ఉ: 8నుండి సా: 4వరకు సంప్రతింపునకు ఫీజు రు. 3-00

ప్రతి నెల	జనవేసే ప్రదేశం
9 నుండి 12 వరకు	బొంబాయి- భారదాకవన్, మాటుంగా
14	కడప- లాడ్జి ద్వారక, కలెక్టర్ ఆఫీసు ఎదురుగా
15	కర్నూలు- కంద్రాలాడ్జి, పాత్కుకోడ్
16 } 17 }	హైద్రాబాద్-జాజిమహల్ హోటల్, కింగ్‌కోఠిరోడ్
18	నిజామాబాద్- శాంతి నివాస్, స్టేషన్‌రోడ్
19	వరంగల్- హోటల్ నటరాజ్
20	బెజ్వాడ- మైసూర్ కేఫ్, బస్‌స్టాండ్ దగ్గర
21	రాజమండ్రి- శాంతినివాస్ మెయిన్ రోడ్
22	తాడేపల్లిగూడెం- శాంతినివాస్,
23	విజయవాడ- మోడరన్ కేఫ్, సొమారంగంబొక్
24	గుంటూరు- ఉడిపి శ్రీకృష్ణభవన్, స్టేషన్‌రోడ్
25	చీరాల- జీవన్‌లాడ్జి
26	ఒంగోలు- హోటల్ అభిలాష, మెయిన్‌రోడ్
27	నెల్లూరు- శ్రీ కోమల లాడ్జి, కె జి పేట
28	తిరుపతి- హోటల్ భీమాస్, రైల్వే స్టేషన్ వద్ద
29	చిత్తూరు- ఎం. ఎస్ ఆర్,లాడ్జి, హైరోడ్

Karthikeya Vaidyasalai, PALANI, (Tamil Nadu)

Prabhat

ప్రేక్షకుల కోర్కెపైన పొడిగించబడింది నేడు వారం

రోజూ ఉదయం 11-30 ఆట

తిక్క శంకరయ్య

(కొత్త ప్రింటు)

ఎన్ టి రామారావు. కృష్ణకుమారి జయలలిత పద్మనాభం, నాగభూషణం.

విజయ

కమల్-హైదరాబాదు

నేడే చూడండి

ఉదయం 11-15 గం.

ఆస్తులు-అంతస్తులు

కాంతారావు, జాజిశ్రీ, రేలంగి, ఎస్ వరలక్ష్మి పద్మనాభం, విజయలలిత

అప్సర

లాల్‌దర్వాజ హైదరాబాద్

నేడు ఉదయం 11-30 ఆట

అత్తగారు కొత్తకోడలు

కృష్ణ, విజయ నిర్మల, సూర్యకాంతం, హరనాథ్ జయంతి, రాజబాబు, రమాప్రభ, సత్యనారాయణ

రహత్

ప్రతిరోజూ ఉదయం 10-30గం

పి.ఎ పి వారి

నవరాత్రి

(కొత్త ప్రింటు)

ఏ. నాగేశ్వరరావు, సావిత్రి, గుమ్మడి జగ్గయ్య

గమనిక శ్రీలకు ప్రత్యేక క్లాసు గలదు రేట్లు 0-60 పైసలు మాత్రం

6వ సంయుక్త వారం

శ్రీకాంత్ అండ్ శ్రీకాంత్ ఎంటర్‌ప్రైజెస్

సతీ అనసూయ

ఎన్టీయార్, శారద కాంతారావు శోభన్‌బాబు కృష్ణబాబు పద్మమతి జ్యోతిలక్ష్మి

రోజూ 2-30, 6-15, 9-30

సాగర్ అంజలి

ఆదిత్య, హైదరాబాద్ సికింద్రాబాద్

సంగమ్

(బుర్ కంచేవసి-హైదరాబాద్



లింటాస్—HPIG. 28-145 TM

శుక్రవారం 25వ తేదీన
విడుదల
అఖిల కళామందిర్ వారి
'మర్యాద'
(ఈస్మన్ కలర్)

రాజేష్‌ఖన్నా, రాజ కుమారి మాలాసిన్హ
హెలెన్, ప్రాణ
నిర్మాత, దర్శకుడు సంగీతం
అరవింద్‌సేన్ కళ్యాణ్‌జీ ఆనంద్‌జీ
విక్రాంతి సైక్లాలెన్
ఎయిర్ కండిషన్డు ఐషీరబాగ్
హైదరాబాదు
ఆశా సంగీత్
కాలిబండ ఎయిర్ కండిషన్డు
సికిందరాబాదు
అడ్వాన్సు బుకింగ్. ఆదివారం 20వ తేదీనుంచి సంగీత, సైక్లాలెన్ ఆశాలలో పగలు 10 నుంచి 12-30 గంటల మధ్య మామూలు అటల సమయాలలోను సోమవారం21నుంచి విక్రాంతిలోపగలు 11-00 నుంచి 1-00 మధ్య, 4 గంటలు మొదలు రాత్రి 7 గంటలమధ్య
క్వాన్ పిక్చర్స్ రిలీజ్

నేడే చూడండి
దెవరి ఫిల్మ్స్:
"హాథీ మేరే సాథీ"
(ఈస్మన్‌కలర్)

DEVAR FILMS
Haathi mere Saathi

రాజేష్‌ఖన్నా తనూజ మహమూద్ (జూ)
దర్శకత్వం:
ఎమ్ ఎ తిరుముగం
సంగీతం
లక్ష్మీకాంత్ ప్యారెలాల్
లత లిబర్టీ
సుధ మినర్వా
నేడు ఆఖరిరోజు:
కిల్బనలో
రోజూ 3 ఆటలు: 3-00 6-15, 9-30
—జగత్ పిక్చర్స్ రిలీజ్

THE ANDHRA BANK LTD.

గౌరవనీయులు
రాష్ట్రపతి
డాక్టర్ వి. వి. గిరి గారు
ఆంధ్ర బ్యాంక్
లిమిటెడ్
న్యూఢిల్లీ కిన్నాట్ సర్కస్‌ని ఆఫీసుకు
18-6-1971 తేదీ
(నేడే) సాయంత్రం 6 00 గంటలకు
న్యూఢిల్లీ విజ్ఞాన్ భవన్‌లో ప్రారంభోత్సవం
చేస్తున్నారు.

కె. గోపాల్‌రావు
చైర్మన్
ఎమ్. వి సుబ్బారావు
జనరల్ మేనేజర్
ప్రజాసేవలో జాతీయం చేయని బ్యాంకు

EDS. 1647

8వ సంయుక్త వారం!



పి.ఎస్.ఆర్.పిక్చర్స్ వారి
పదకొండు రాత్రులు
నిర్మాత: పింజలనాగేశ్వరరావు దర్శకత్వం: కె.ఎస్.ఆర్.దాస్
కిమీరా దేవరాజ్ సంగీతం సత్యం రచన కృష్ణమోహన్
రామకృష్ణ, విజయలలిత, జ్యోతిలక్ష్మి,
కమల్ రాజేశ్వర్
హైదరాబాద్ సికిందరాబాద్
రోజు 3ఆటలు 2-45, 6-15, 9-30
ప్రభాత్-హైదరాబాదు
రోజూ 3 ఆటలు 2-15, 6-00, 9-15
రీగల్-ఖైరతాబాదు
రోజు 3 ఆటలు 2-15 [illegible] 6-45
2 వారం: సరోజ్ వరంగల్ సుందర్ అమ్మలగూడ రాధాకృష్ణ సికిందరాబాద్ ప్రభాత్ మహబూబ్‌నగర్
శ్రీ పద్మ పిక్చర్స్ రిలీజ్

ఆకాశవాణి — శనివారం 19-6-1971

హైదరాబాద్-ఏ

405.4 మీ (740 కిలోసై.)
62.50 మీ (4800 కిలో సై)
ఉ॥ 6-00 నుంది 7-45 వరకు
42.02 మీ (7140 కిలో సై)
ఉ॥ 8-00 నుంది 9-30 వరకు
42.02 మీ (7140 కిలో సై)
ఉ॥ 9-45 నుంది సా॥ 5-55 వరకు
62.50 మీ (4800 కిలో సై)
సా॥ 5-30 నుంది రా॥ 11-05 వరకు

ఉ॥ 6-00 వందేమాతరం మంగళధ్వని 6-10 భక్తిరంజని 6-40 గానసుధ 7-00 తెలుగులో వార్తలు 7-15 కమలాబాయ్ పోర్‌డార్ 7-45 సంకీర్తనం 8-00 హిందీలో వార్తలు 8-15 ఆంగ్లములో వార్తలు 8-30 విజయవాడ వలె 9-00 బాలావరణ మూవన, ప్రసార సమా ప్రి

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం 1-00 సెంపొన్నార్ కోయిల్ 1-30 ఆంగ్లంలో వార్తలు 1-40 చిత్రసీమ 1-50 తెలుగులో వార్తలు 2-00 బాలావరణ మూవన. చిత్రసీమ 2-30 బాలానందం 3-00 ప్రసార సమా ప్రి

స్థానిక వర్తమానాలు 6-00 ఆంగ్లములో వార్తలు 6-05 హిందీలో వార్తలు 6-15 సంప్రదాయ సంగీతం 6-25 వ్యవసాయ దారులకు 6-30 కల్పలత 7-00 తెలుగులో వార్తలు 7-15 పంటసీమలు 7-45 వార్తావాహిని 8-00 యువ వార్తలు 8-45 హిందీలో వార్తలు 9-00 ఆంగ్లములో వార్తలు 9-15 నాటిక (హైదరాబాద్‌నుంచి రిలే) 9-30 అఖిల భారత సంగీత కార్యక్రమము (ఢిల్లీనుండి రిలే) 11-00 ఆంగ్లములో వార్తలు ఆనగలమవ వసారి సమా ప్రి

విశాఖపట్నం

322.6 మీ (930 కిలో సై)
సా॥ 5-30 నుంది రా॥ 10-35 వరకు

5-30 సెంపొన్నార్ కోయిల్ 5-55 ప్రసార విశేషాలు 6-00 ఆంగ్లములో వార్తలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 ఉర్దూలో వార్తలు (హైదరాబాద్ కడపలు మాత్రమే) 6-25 వ్యవసాయ దారులకు వార్తా ప్రసారము 6-30 గ్రామ సీమలు 7-00 తెలుగులో వార్తలు 7-15 వ్యవసాయదారులకు 7-30 సుఖ సంసారం నంచికా కార్యక్రమము సమర్పణ: వర లక్ష్మి 7-45 వార్తావాహిని 8-00 లలిత సంగీతం 8-30 చిత్రసీమ 8-45 హిందీలో వార్తలు (కడప, మాత్రమే) 9-00 ఆంగ్లంలో వార్తలు 9-15 నాటిక 9-30 అఖిలభారత సంగీత కార్యక్రమము (ఢిల్లీ నుండి రిలే) 11-00 ఆంగ్లములో వార్తలు 11-05 బాలావరణ నూతన ఆవగలమవ. ప్రసార సమా ప్రి

కడప

(322.8 మీ 900 కిలో సై)
సా॥ 5-30 నుంది రా॥ 10-35 వరకు
శనివారములు మాత్రమే
సా॥ 5-30 నుంది రా॥ 11-05 వరకు

హైదరాబాద్-బి

317.4 మీ (1880 కిలో సై)
ఉ॥ 6-00 వందేమాతరం 6-10 భక్తి సంగీత్ 6-35 హిందీలో వార్తలు 6-40 ఆంగ్లములో వార్తలు 6-45 ప్రాదేశిక సంగీత్ 7-15 యువవాణి 9-00 ప్రసార సమా ప్రి

మ॥ 2-00 పిల్మ్‌గానే 2-10 ఉర్దూలో వార్తలు 2-20 సుగం సంగీత్ 2-30 కమలాబాయ్ పోర్‌డార్ 3-00 ప్రసార సమా ప్రి

5-30 సంక్షి ప్రశ్న చిత్రం 8-15 రూపకం 8-45 హిందీలో వార్తలు 9-00 పిల్మ్‌గానే 9-15 ఉర్దూలోవార్తలు 9-30 ఉర్దూలో కార్యక్రమము 10-30 జనగణమన. ప్రసార సమా ప్రి

విజయవాడ

357.1 (840 కి.సై)

విశాఖపట్నం

322.6 మీ (930 కిలోసై)
ఉ॥ 6-00 నుంది 9-00 వరకు
మ॥ 11-55 నుంది 2-30 వరకు

ఉ॥ 6-00 వందేమాతరం, భక్తి దయం. ప్రసార విశేషాలు 6-10 భక్తి రంజని 6-40 ఆంగ్లములోవార్తలు 6-45 సూక్తి ముక్తావళి 6-50 పొంచనములు 7-00 తెలుగులోవార్తలు 7-15 సంగీత శిక్షణ దేశభక్తిగీతం 7-30 పాలవెల్లి 8-00 హిందీలో వార్తలు 8-15 ఆంగ్లములో వార్తలు 8-30 శిష్టగారిపతిశాస్త్రి: వీణ 9-00 ప్రసార సమా ప్రి

11-45 చిత్రతరంగిణి 12-30 కార్మికుల కార్యక్రమం 1-00 హైదరాబాద్ వలె 1-30 ఆంగ్లములో వార్తలు 1-40 పసిడి పంటలు 1-50 తెలుగులో వార్తలు 2-00బాలావరణ నూతన, 2-01 శిష్ట గారిపతిశాస్త్రి: వీణ 2-30 ప్రసార సమా ప్రి

సా॥ 5-30 హైదరాబాద్ వలె 5-55

Printed by K. R. Pattabiram, B.A for the Proprietor of The Deccan Chronicle Press, 36, Sarojini Dev Road, Secunderabad. Managing Editor & Publisher: K. R Nandagopal L.M.E.E. Editor: Gora Sastry.

సిద్దిపేట సమీపంలో లారీ ప్రమాదంవల్ల ఒక వ్యక్తి మరణం

(ఆంధ్రభూమి విలేకరి)

సిద్దిపేట, జూన్ 17

ఇటీవల సిద్దిపేటనుండి హైదరాబాద్ వెళ్ళుతున్న లారీ ప్రమాదంవల్ల మందపల్లి గ్రామానికి చెందిన రాజయ్య అనే వ్యక్తి మరణించాడు. మరో వ్యక్తి గాయపడగా సిద్దిపేట ఆసుపత్రిలో చేర్చారు.

ఇద్దరు వ్యక్తులు రోడ్డుమీద కాలినడక కనబోవుచుండగా వేగంగా పోతున్న లారీ వారిమీదనుండి పోవడంవల్ల ఈప్రమాదం జరిగింది. సిద్దిపేట పోలీసువెంటనే సమాచారమందజేగిన పోలీసు వారితో సహా పోలీసుస్టేషన్‌కు తీసుకువచ్చారు. కేసుదర్యాప్తు చేస్తున్నారు.

13 లక్షల వ్యయంతో 12 గ్రామాలకు విద్యుచ్ఛక్తి సరఫరా

(ఆంధ్రభూమి విలేకరి)

వేములవాడ జూన్ 17

సిరిసిల్ల గ్రామీణ విద్యుచ్ఛక్తి సహకార సంఘం జనరల్ మేనేజర్ శ్రీ అబుల్ కరీంఖాన్ ఇటీవల విలేకరులతో గొడ్డిలో మాట్లాడుతూ దాదాపు 12 లక్షల రూపాయల వ్యయంతో ఈ దిగువ గ్రామాలకు దాదాపు విద్యుదీకరణ కార్యక్రమం పూర్తి అయినట్లు తెలిపారు.

గడిసింగారం, కొలనూరు, కొర్నపేట, గూడెం, సింగారం, చందుగిరి, ముస్తిపల్లి, హన్మాజిపేట, సర్దాపూర్, ఆళ్ళపల్లి, మామిడిపల్లి మాన్వాడ

ఓట్లలెక్కింపు పద్ధతి విరమణ ప్రతిపాదన: రాజ్యసభలో ఓటమి

న్యూఢిల్లీ జూన్ 15 (యు. ఎన్. ఐ)

ఇటీవలి లోకసభ అర్ధాంతర ఎన్నికలలో అనుసరించిన ఓట్ల లెక్కింపు విధానాన్ని రద్దు చెయ్యాలనికోరుతూ మార్క్సిస్టులు ప్రతిపాదించిన ఒక తీర్మానాన్ని నిన్న రాజ్యసభ తోసిపుచ్చినది.

మార్క్సిస్టు సభ్యుడు శ్రీ నలినీ కుమార్ గంగూలీ ప్రతిపాదించిన ఈ తీర్మానాన్ని జనసంఘం, ఎస్. ఎస్. పి, ప్రతిపక్ష కాంగ్రెస్ సభ్యులు బలపరిచారు.

9 నిమిషాలసేపు జరిగిన చర్చకు న్యాయశాఖామంత్రి శ్రీ హెచ్. ఆర్. గోఖలే సమాధానం చెప్పుతూ, ఓటింగుకు ముందూ, ఓటింగు తర్వాతా అభ్యర్థులు అక్రమాలకుగాని, బలాత్కారాలుగాని జరిగకుండా చూడటానికే మోనిటరింగ్ పద్ధతిని ప్రవేశపెట్టడమైనదని, నిజానికి ఈ నూతన పద్ధతివల్ల ప్రజాస్వామ్య వ్యవస్థ పటిష్టమైనదని అన్నారు.

తీర్మానాన్ని ప్రతిపాదించినవారు ఈ పద్ధతికి వ్యతిరేకంగా బలమైన కారణాలను చూపించలేక పోయారనీ, ఒకటికి బదులు మరొకటి ఓట్లువేసిన సంఘటనలు సాధారణంగా లభించవన్నవాదంలో కూడా ఆధారబలం లేదనీ, ఇందుకై వేరే పద్ధతులు ఉన్నాయని శ్రీగోఖలేఅన్నారు. కొందిపాటి ఎన్నికల విషయంకోసం ఎన్నికల పవిత్రతను త్యాగం చెయ్యరాదనివి ఆయన అన్నారు.

25 వతేదీ విడుదల

జెమినీ సంస్థలు మధుమురవీస్
కళ్యాణ మంటపం
దర్శకత్వం, నిర్మాత: వి. మధుసూదనరావు (ప్రొడక్షన్ మేనేజర్)

జీవితానికి, జీవితలక్ష్యానికి; మారేకాలానికి, మారని సాంప్రదాయాలకీ మధ్య సంఘర్షణలో సతమతమౌతున్న నేటి సామాజిక వ్యవస్థలో.....
సాంప్రదాయంలోని చెడును అమలు పర్చప్రయత్నించిన "రంగనాయకి" చెడును వ్యతిరేకించప్రయత్నించి తలవంచిన "అన్నపూర్ణ" చెడు సాంప్రదాయాలకు లోనైన లోకరీతులనీ, నీతులనీ, సవాలు చేసి, ఎదురు తిరిగి నిలబడిన "చంద్రముఖి" ఈ మూడు తరాలగాథ యీకథ.

సంగీతం: తాతినేని సత్యం దర్శకత్వం: చిత్రీకరణ: వెంకటరత్నం • మాటలు: శివరామకృష్ణ
పాటలు: దేవులపల్లి, వేటూరి, సినారె
ఎడిటింగ్: అజిత్ ప్రొడక్షన్ ఎంటర్ ప్రైజెస్ నిర్మించినది.

దీపక్-హైదరాబాద్ రీగల్-ఖైరతాబాద్ హైదరాబాద్ ప్యారడైజ్-సికిందరాబాద్